

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 06, సెప్టెంబర్ 2026 16 పేజీలు

విద్యార్థుల విజయాలే లక్ష్యంగా..

ఉపాధ్యాయ అవార్డు సొంతం

విద్యార్థుల విజయాలే లక్ష్యంగా.. ఉపాధ్యాయ అవార్డు సొంతం

కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా పురస్కారం..

అభినందించిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థుల విజయాలే లక్ష్యంగా, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే సంకల్పంతో విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న శ్రీమతి మటేటి కృష్ణ ప్రియకు పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. విద్యార్థుల విద్యా ప్రగతి, సమగ్ర వికాసం, నైపుణ్యాల అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. పెద్దపల్లిలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఆమె ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

2 లో

ప్రభుత్వాలు వరి పంట వద్దన్నా.. తగ్గేదేలేదంటున్న రైతన్నలు..

ఒక కోటి 19లక్షల ఎకరాలలో పంటల సాగు..

చాలని వాన

జమ్మికుంట / హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నాటి నుండి నేటి దాక రైతులు శ్రీరాంసాగర్ నీరు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి వరి పంటలు పండించడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఇబ్బడి ముబ్బడిగా పండిన వరి పంటను అందులో దొడ్డు రకం ధాన్యాన్ని మొన్నటి దఫా కేంద్ర ప్రభుత్వం కొనడానికి ముందుకు రాకున్న రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లతో దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గోదాంలో నిల్వలు పేరుకుపోవడంతో ప్రభుత్వాలు కొనుగోళ్లకు ముందుకు రాలేకపోతున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ యేడు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఆశించిన దానికంటే అతి తక్కువ శాతం వర్షపాతం నమోదు కావడం ఆగష్టు మొదటి వారానికల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి నీరు రాకపోవడంతో కరీంనగర్ లోయర్, అప్పర్ మానేర్ డ్యాంలలోకి నీరు రాక కాకతీయ కాలువలో నీరు వదలలేకపోయారు.



2 లో

గురువులే భావితరాల రూపశిల్పులు..

జిల్లాను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుదాం : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: గురువులే భావితరాల రూపశిల్పులని, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిం చారు. కలెక్టర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీ, విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.



2లో

రోజువారీ ఉత్పత్తిని 1.90 లక్షల టన్నులకు పెంచే

ప్రణాళిక

లక్ష్యం.. 6.50 కోట్లు!

ఐదు నెలల్లో 2.53 కోట్ల టన్నుల బొగ్గు రవాణా వార్షిక లక్ష్యంలో 38.9 శాతం పూర్తి.. మిగిలిన ఏడు నెలల్లో 3.97 కోట్ల టన్నులు సాధించాలి



గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో రానున్న ఏడు నెలలు కీలకం కానున్నాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 6.50 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకుంది. ఆర్థిక సంవత్సరం తొలి ఐదు నెలలు పూర్తయ్యే నాటికి 2.53 కోట్ల టన్నుల బొగ్గును రవాణా చేసింది. దీంతో వార్షిక లక్ష్యంలో 38.9 శాతం సాధించినట్లయింది. ఇంకా 3.97 కోట్ల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసి రవాణా చేయాల్సి ఉంది. మిగిలిన కాలంలో ఉత్పత్తి వేగాన్ని గణనీయంగా పెంచితేనే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునే అవకాశం ఉంది.ఐదు నెలల లక్ష్యంలో 93 శాతంసంస్థ వార్షిక లక్ష్యంతో పాటు ప్రతి కాలానికి అంతర్గత ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించుకుంటోంది.

2 లో

గురువులే భావితరాల రూపశిల్పులు...

జిల్లాను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుదాం : కలెక్టర్ చిత్రా మిశ్రా...

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: గురువులే భావితరాల రూపశిల్పులని, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కలెక్టర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీ, విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠశాల రెండో ఇల్లు అని.. బాల్యం నుంచే పాఠ్యాంశాలతో పాటు శుభ్రత, ధైర్యం, క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇలాంటి స్థితిలో ఉన్నామంటే తనకి చదువు చెప్పిన ఉపాధ్యాయులే కారణమని తెలిపారు. నా ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటానని పేర్కొన్నారు. అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అని.. ఇలాంటి వృత్తిలో ప్రతి నిమిషం బాధ్యతగా పనిచేస్తూ రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంపొందించేందుకు ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసీ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్య అందించాలని పేర్కొన్నారు. అన్ని పాఠశాలల ప్రగతిపై మండలాల వారిగా డీటెయిల్ రివ్యూ నిర్వహించాలని పేర్కొన్నారు. మరిన్ని సివిల్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సమస్యలు ఉన్నా ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. భయంతో కాకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతున్నారని.. వారి తోడ్పాటును అభినందించారు. మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. వ్యక్తి ఉన్నత స్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని.. విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికి తీసేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ

నగరపాలిక పరిధిలోని పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సైన్స్ మ్యూజియంను ఆధునీకరించామని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. డీఈవో చైతన్య జైని మాట్లాడుతూ విద్యార్థుల ప్రగతికి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని తెలిపారు.. భాగస్వాములు అవుతున్న ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. కలెక్టర్ మార్గదర్శకత్వం మరింత స్ఫూర్తిని ఇస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించి సన్మానించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం సెక్రటరీ భగవంతయ్య, స్పెషల్ అధికారులు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, దాసి శ్రీనివాస్, మహేందర్, జీ సీడీఓ ఉమారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఎంఈఓ లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్యం.. 6.50 కోట్లు!

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో తొలి ఐదు నెలలకు 229 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకుంది. దీనికి గాను 213.31 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించింది. అంటే నిర్దేశిత ఐదు నెలల లక్ష్యంలో 93 శాతం మేరకు పురోగతి సాధించింది. వార్షిక లక్ష్యంతో పోలిస్తే ప్రగతి 39 శాతానికి చేరువలో ఉన్నా.. అంతర్గత లక్ష్యంతో పోలిస్తే పనితీరు మెరుగ్గా ఉండటం కొంత ఊరటనిస్తోంది.అయితే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి 6.50 కోట్ల టన్నుల లక్ష్యాన్ని చేరుకోవాలంటే రానున్న ఏడు నెలల్లో ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఇప్పటివరకు సాధించిన 2.53 కోట్ల టన్నులకు అదనంగా మరో 3.97 కోట్ల టన్నులను సాధించాల్సి ఉంటుంది.మిగిలిన కాలమే కీలకంసింగరేణి గనుల్లో వర్షాకాలం ప్రభావం బొగ్గు ఉత్పత్తిపై కనిపిస్తుంది. ముఖ్యంగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు నీటి తొలగింపు, రహదారుల నిర్వహణ, యంత్రాల రాకపోకలు, బొగ్గు రవాణా వంటి అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి. దీంతో ఉత్పత్తి కార్యకలాపాలపై కొంత ప్రభావం పడుతుంది.ప్రస్తుతం వర్షాకాలం ముగిసే దశకు చేరుకోవడంతో ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనులను వేగవంతం చేయాలని సంస్థ భావిస్తోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే భారీ యంత్రాలను పూర్తి సామర్థంతో వినియోగించి ఉత్పత్తిని పెంచేందుకు అవకాశం ఉంటుంది.రోజుకు 1.90 లక్షల టన్నులుమిగిలిన లక్ష్యాన్ని అందుకోవడంలో భాగంగా రోజువారీ బొగ్గు ఉత్పత్తిని 1.90 లక్షల టన్నులకు పెంచేలా అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. గనుల వారీగా ఉత్పత్తి లక్ష్యాలను నిర్దేశించి, వాటి అమలును ఎప్పటికప్పుడు సమీక్షించనున్నారు. తవ్వకం నుంచి బొగ్గు రవాణా వరకు ఎక్కడా అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవడం ద్వారా ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించనున్నారు.ఓపెన్‌కాస్ట్ గనుల్లో ఉత్పత్తి పెంపుతో పాటు భూగర్భ గనుల్లోనూ అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించు కోవాల్సి ఉంటుంది. యంత్రాల పనితీరు, కార్మికుల అందుబాటు, బొగ్గు రవాణా సామర్థం వంటి అంశాలు కూడా లక్ష్య సాధనలో కీలకంగా మారనున్నాయి.నెలకు 56 లక్షల టన్నులకుపైగా మిగిలిన 3.97 కోట్ల టన్నుల లక్ష్యాన్ని ఏడు నెలల్లో పూర్తి చేయాలంటే నెలకు సగటున 56.7 లక్షల టన్నులకుపైగా బొగ్గును ఉత్పత్తి చేసి రవాణా చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు నమోదైన పురోగతితో పోలిస్తే రానున్న నెలల్లో ఉత్పత్తి వేగాన్ని పెంచాల్సిన అవసరం స్పష్టమవుతోంది.వర్షాకాలం అనంతరం లభించే అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవడంతో పాటు గనుల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తే లక్ష్యానికి చేరువ కావచ్చని అధికారులు భావిస్తున్నారు. దీంతో సింగరేణి యాజమాన్యానికి రానున్న ఏడు నెలలు ఉత్పత్తి పరంగా అత్యంత కీలకంగా మారాయి.

గణాంకాల్లో సింగరేణి వార్షిక లక్ష్యం: 6.50 కోట్ల టన్నులు

తొలి ఐదు నెలల్లో సాధన: 2.53 కోట్ల టన్నులు

వార్షిక లక్ష్యంలో ప్రగతి: 38.9 శాతం

మిగిలిన లక్ష్యం: 3.97 కోట్ల టన్నులు

ఐదు నెలల అంతర్గత లక్ష్యం: 229 లక్షల టన్నులు

సాధించిన ఉత్పత్తి: 213.31 లక్షల టన్నులు

ఐదు నెలల లక్ష్యంలో సాధన: 93 శాతం

మిగిలిన సమయం: ఏడు నెలలు

విద్యార్థుల విజయాలే లక్ష్యంగా.. ఉపాధ్యాయ అవార్డు సొంతం

మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల విజయాలే లక్ష్యంగా.. ఉపాధ్యాయ అవార్డు సొంతం

కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా పురస్కారం..

అభినందించిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ సంజీవ్ కుమార్

విద్యార్థులే కేంద్రంగా బోధఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ కృష్ణ ప్రియ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు.నాణ్యమైన విద్యకు ప్రాధాన్యంప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఆమె పనిచేస్తున్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం, విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల ప్రగతిని పర్యవేక్షించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి భవిష్యత్తు లక్ష్యాలను సాధించేలా మార్గనిర్దేశనం చేస్తున్నారు.కృషికి లభించిన గుర్తింపుఉపాధ్యాయ వృత్తిపై అంకితభావం, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, విద్యా రంగంలో చేస్తున్న విశిష్ట సేవలు, పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆమెను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆమె సేవలకు లభించిన గౌరవంగా పలువురు అభివర్ణించారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో విద్యార్థుల కోసం పనిచేయాలనే ఉత్సాహాన్ని కలిగిస్తుందని కృష్ణ ప్రియ పేర్కొన్నారు.చైర్మన్ అభినందనలుకృష్ణ ప్రియకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మటేటి సంజీవ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కృష్ణ ప్రియ చేస్తున్న కృషికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు. ఉపాధ్యాయురాలిగా ఆమె చూపుతున్న అంకితభావం, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతమైన విధానం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పురస్కారం పాఠశాలకే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ గర్వకారణమన్నారు. పాఠశాలలో హర్షాతిరేకంమటేటి కృష్ణ ప్రియ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడంతో ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో హర్షం వ్యక్తమైంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఆమెను అభినందించారు. ఆమె సేవలు తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాలను తన విజయాలుగా భావిస్తూ పనిచేస్తున్న కృష్ణ ప్రియకు లభించిన ఈ గౌరవం విద్యారంగంలో ఆమె చేస్తున్న కృషికి నిదర్శనమని అన్నారు.విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు మరింత కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని చైర్మన్ మటేటి సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తూ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

ప్రభుత్వాలు వరి పంట వద్దన్నా.. తగ్గేదేలేదంటున్న రైతన్నలు..

ఒక కోటి 19లక్షల ఎకరాలలో పంటల సాగు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నాటి నుండి నేటి దాక రైతులు శ్రీరాంసాగర్ నీరు అందుబాటులోకి వచ్చినప్పటి నుండి వరి పంటలు పండించడానికి ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. గత నాలుగు సంవత్సరాలలో ఇబ్బడి ముబ్బడిగా పండిన వరి పంటను అందులో దొడ్డు రకం ధాన్యాన్ని మొన్నటి దఫా కేంద్ర ప్రభుత్వం కొనడానికి ముందుకు రాకున్న రాష్ట్ర ప్రభుత్వం సన్నవడ్లతో దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గోదాంలో నిల్వలు పేరుకుపోవడంతో ప్రభుత్వాలు కొనుగోళ్లకు ముందుకు రాలేకపోతున్నాయని ప్రచారం జరుగుతుంది. ఈ యేడు రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఆశించిన దానికంటే అతి తక్కువ శాతం వర్షపాతం నమోదు కావడం ఆగష్టు మొదటి వారానికల్ల శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్‌లోకి నీరు రాకపోవడంతో కరీంనగర్ లోయర్, అప్పర్ మానేర్ డ్యాంలలోకి నీరు రాక కాకతీయ కాలువలో నీరు వదలలేకపోయారు. అయినప్పటికి అప్పటి వరకే ఉత్తర తెలంగాణ జిల్లాలలో రైతులు వ్యవసాయ బావుల వద్ద, వాగుల వద్ద నీరు లభించే లోతట్టు ప్రాంతాలలో ఇబ్బడి ముబ్బడిగా సన్నరకం వరి పంటను నాట్లు వేసారు. దీనితో రైతాంగానికి యూరియా, డిఏపి ఎరువులు అవసరం పడడంతో ప్రభుత్వం వ్యవసాయ శాఖ తరుపున అవసరమున్న రైతులు ప్రభుత్వ యాప్ ద్వారా యూరియా, డిఏపి నమోదు చేసుకుని సహకార సంఘాలు ఎంపిక చేసిన సొసైటీల వద్ద కొనుగోలు చేసే అవకాశం ఏర్పాటు చేసింది. అయినప్పటికి గడిచిన 45రోజుల కాలంలో రైతాంగానికి ఎక్కడ కూడా కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో నేటికి సక్రమంగా యూరియా సరిపడేంతగా లభించడం లేదు. రాష్ట్రంపై ఈ యేడు ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉంటుందని సమృద్ధిగా వర్షాలు పడవని వాతావరణ శాస్త్రవేత్తలు వెల్లడించినప్పటికి రైతాంగం ఆ విషయాన్ని పెడచెవిన పెట్టింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రైతులు వరి పంట జోలికి వెళ్లవద్దని తక్కువ రోజులలో చేతికి వచ్చే ఆరుతడి పంటలను.. అపరాలను పండించుకోవాలని ప్రభుత్వాలు వ్యవసాయ శాఖ ద్వారా గొంతు చింపుకున్న రైతులు వరి పంట నాట్లు వద్దన్న వేయడంలో.. ఎక్కడ తగ్గేదేలేదన్న ఆలోచనతో ఆగష్టు మూడోవ వారానికల్ల ఎక్కడ చూసిన వరి, పత్తి పంటలు సమృద్ధిగా వేసారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగష్టు 31వ తేది నాటికి ఒక కోటి 19లక్షల ఎకరాలలో వివిధ రకాల పంటలు రైతులు సాగుచేయగా, అందులో అత్యధికంగా వరి సాగు విస్తీర్ణమే 50.92లక్షల ఎకరాలుగా సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ గణంకాలు వెల్లడిస్తున్నాయి. 48.21 లక్షల ఎకరాలలో పత్తి పంట సాగుచేయగా, మిగిలిన 20.41లక్షల ఎకరాలలో ఇతర ఆరుతడి పంటలను రైతాంగం సాగుచేసినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ వెల్లడించింది. తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యంగా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో రైతులు సాగుచేసిన ప్రతి 10 ఎకరాలలో దాదాపుగా 8ఎకరాలలో వరి, పత్తి పంటలే ఉన్నాయని గణంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గిడ్డంగులలో బియ్యం నిల్వలు పేరుకుపోయి ఉండడంతో గోదాంలను ఖాళీ చేసేందుకు ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఒక్క నెల బియ్యం సరఫరా చేసే బదులు, మూడు నెలల బియ్యం లబ్దిదారులకు అందిస్తుండడంతో కొంతలో కొంత గోదాంల ఖాళీ ఏర్పాడుతున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.

ఫిబ్రవరి వరకు ఎల్‌నినో ప్రభావం.. నిపుణుల హెచ్చరికలు..

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాతవారణం అనేక చోట్ల కారు మబ్బులు కమ్ముకోవడం.. మరికొన్ని చోట్ల వేసవి తలపించే ఎండలు కొడుతుండడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతుంది. ఇప్పటికి మంచి మోతాదు వర్షాలు కురిసిన దాఖలాలు లేవు. ఎక్కడో ఒకటి రెండు చోట్ల వర్షాలు కురిసాయి. ఇప్పటి వరకు ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఆరుతడి పంటలైన, జాతీయ పంట పత్తి, ఓ మాదిరిగా ఈ పునాసకు తగ్గట్టు ఉంది. ఎక్కువ శాతం వాతవారణంలో ఎక్కువ సేపు వేసవి కాలాన్ని మరిపించే ఎండలు.. దానికి తోడు వాతవరణంలో తేమ లేకపోవడం.. ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు. ఈ సంవత్సరం జూన్ 2వ వారం నుండి ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాపాతం తక్కువ శాతం నమోదైంది. వాతవారణంలో సంభవించిన పెనుమార్పుల వల్ల ఎల్‌నినో ప్రభావం వల్ల ఫిబ్రవరి మాసం వరకు ఉంటుందని వాతవారణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. అనేక చోట్ల వర్షాలు లేకపోవడంతో చెరువుల కింద, కుంటల కింద, కాల్వల కింద కొంత మేరకు వరి నాట్లు వేయలేదు. ప్రస్తుతం వేసిన వరినాట్లు పండి పంట చేతికి వస్తుందా..? రాదా..? అన్న బాధలో రైతాంగం ఆకాశనికేసి దిగాలుగా చూస్తున్నారు.



పోలీసు శాఖలో హోం గార్డుల సేవలు ఎంతో వెలకట్టలేనివి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: పోలీసు శాఖలో గత 35 సంవత్సరాలుగా హోం గార్డులుగా నిస్వార్థ సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది సేవలు చిరస్మరణీయమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీసు శాఖలో గత 35 సంవత్సరాలుగా హోం గార్డులుగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న మంచిర్యాల జిల్లా పరిధిలోని జె. రామయ్య, పెద్దపల్లి జిల్లా పరిధిలోని గోదావరిఖనికి చెందిన పి. సత్తయ్యకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వారికి పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం ఆరోగ్యంగా, ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, హోం గార్డ్స్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ పెద్దన్న, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు



ఎన్. శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ ఎం. తిరుపతి, ప్రధాన కార్యదర్శి జె. అంజనేయులు, సంయుక్త కార్యదర్శి కె. ఓంకార్, సభ్యులు, హోం గార్డ్స్ ఇన్చార్జీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల మార్గదర్శకాలను పాటిస్తూ

ఉన్నత స్థానాలకు ఎదగాలి : కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఎన్టీపీసీ టీ టీ ఎస్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం

సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల ప్రభావంపై అవగాహన

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఉన్నత స్థానాలకు ఎదగాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఎన్టీపీసీ టీటీఎస్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల ప్రభావం, ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతపై ఒక ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వహించారు. రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణకుమార్, సైబర్ నేరాల విభాగం ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ పర్యవేక్షణలో సాగిన ఈ సమావేశానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, మానవ జీవితంలో తల్లిదండ్రులు తొలి గురువులైతే, ఆ తర్వాత ఆ స్థానం ఉపాధ్యాయులదేనని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో ఉన్నత స్థాయికి చేరుకున్నా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పుడూ విస్మరించకూడదని సూచించారు. చదువుకునే సమయంలో లేదా వ్యక్తిగత జీవితంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని మనసులో ఉంచుకోకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పంచుకుంటే మంచి పరిష్కార మార్గాలు దొరుకుతాయని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా గంజాయి వంటి మహమ్మారికి దూరంగా ఉండాలని, ఇది జీవితాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని హెచ్చరించారు. గంజాయి అక్రమ రవాణా లేదా వినియోగం గురించి ఎవరికైనా సమాచారం తెలిస్తే వెంటనే 1908 నంబర్‌కు కాల్ చేసి తెలపాలని కోరారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు, విద్యార్థులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాలో వచ్చే అపరిచితుల లింకులు క్లిక్ చేయకూడదని, బ్యాంకు వివరాలు, ఓటీపీలను ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని



సూచించారు. ప్రజల రక్షణ కోసం గతంలో ఉన్న 100 నంబర్ స్థానంలో ప్రస్తుతం 112 అత్యవసర సేవలు అందుబాటులో ఉన్నాయని, ఏదైనా ఆపద వస్తే వెంటనే ఈ నంబర్‌ను సంప్రదించాలని వివరించారు. విద్యార్థుల భద్రతను పర్యవేక్షించడానికి పోలీసు యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందని, ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌ఓలు పాఠశాలల చుట్టూ భద్రతను పరిశీలిస్తున్నారని చెప్పారు. ఏదేమైనా విద్యార్థులే తమ రక్షణకు మొదటి బాధ్యులుగా ఉంటూ, అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రేపటి పౌరులుగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులుగా ఎదిగి దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ సైబర్ భద్రతా విభాగం రూపొందించిన నివినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు" అనే ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లేశం, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, బసంత్‌నగర్ ఎస్ఐ శ్రీధర్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గాం ఎస్ఐ వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. జయరాజ్, స్థానిక కార్పొరేటర్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు



బేతిగల్‌లో భారీ చోరీ

బీరువా తాళాలు పగులగొట్టి.. బంగారం, వెండి అపహరణ

వీణవంక, ప్రభాతవార్త: వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో ఇంటికి తాళం వేసి శుభకార్యానికి వెళ్లిన కుటుంబానికి చోరీ ఘటనతో షాక్ తగిలింది. శుక్రవారం ఇంటికి తాళం వేసి వెళ్లిన కొక్కిరాల సంపత్‌రావు శనివారం ఉదయం తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. పక్కింటివారు సమాచారం అందించడంతో ఆయన హుటాహుటిన ఇంటికి చేరుకున్నారు.ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా బీరువా తాళాలు పగులగొట్టి కనిపించాయి. అందులో భద్రపరిచిన బంగారం, వెండి ఆభరణాలు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. దీంతో బాధితుడు వీణవంక పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు ఏఎస్సై వెంకటిరెడ్డి కేసు నమోదు చేశారు. చోరీకి పాల్పడిన గుర్తుతెలియని వ్యక్తుల కోసం పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పరిసర ప్రాంతాల్లో అనుమానితుల కదలికలు, సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పెద్దపల్లిలో దొంగిలించిన

బైక్‌తో నిందితుడి అరెస్ట్

పెద్దపల్లి ఎస్ ఐ కే. నరేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదర్శనగర్ ప్రాంతానికి చెందిన మొంగాని సతీష్ ఇంటి ముందు పార్క్ చేసిన స్కూటీని గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారని, ఈ మేరకు బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయడం జరిగిందని పెద్దపల్లి ఎస్ ఐ కే. నరేష్ తెలిపారు. శనివారం ఉదయం 11 గంటలకు పెద్దపల్లి బస్ స్టాండ్ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా, సాగర్ రోడ్డుకు చెందిన ఎండీ ఇంతియాజ్ దొంగిలించిన స్కూటీపై వెళ్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పోలీసుల విచారణలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న నిందితుడు జల్సాలకు అలవాటుపడి డబ్బుల కోసం ఈ నేరానికి పాల్పడినట్లు అంగీకరించాడని వివరించారు. నిందితుడిపై గతంలో 2019లో పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో గంజాయి కేసు నమోదైనట్లు గుర్తించామని, దొంగిలించిన బైక్‌ను స్వాధీనం చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

అక్రమ మట్టి తవ్వకాలను ఆపడంలో అధికారుల వైఫల్యం

రెండో వార్డు శాంతానగర్ బాధితుడు సానికొమ్ము రాంరెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లిలో విచ్చలవిడిగా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా విఫలమైందని శాంతానగర్ రెండో వార్డుకు చెందిన సానికొమ్ము రాంరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను పూర్తి అంధుడినైనప్పటికీ అక్రమ మట్టి మరియు మొరం తవ్వకాలపై పక్కా ఆధారాలు సేకరించి పోరాడుతుంటే, కళ్లుండి కూడా అధికారులు పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వెలిబుచ్చారు. గత ఒక నెల రోజులుగా పెద్దపల్లి ప్రాంతంలో జరుగుతున్న ఈ అక్రమ రవాణాపై రెవెన్యూ, మైనింగ్, రవాణా అలాగే పోలీసు శాఖల అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్‌కు సైతం లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసి వాట్సాప్ ద్వారా రసీదులు పంపినా ఫలితం లేకపోయిందని పేర్కొన్నారు. పెద్దపల్లి పరిధిలో నిత్యం సుమారు 100 నుంచి 150 ట్రిప్పుల మేర అక్రమ మట్టి రవాణా జరుగుతోందని, ముఖ్యంగా భోంపల్లి, కన్నాల మరియు మద్దికుంట గ్రామాల్లో ఉదయం ఆరు గంటల నుంచే టిప్పర్లు పరుగులు పెడుతున్నాయని వివరించారు. మైనింగ్ అధికారులను సంప్రదిస్తే పోలీసులను కలవమంటారని, పోలీసులు మాత్రం తమ పరిధి కాదంటూ బాధ్యతను విస్మరిస్తున్నారని వాపోయారు. రూరల్ ఎస్సై, సిబ్బంది కళ్ల ముందే వాహనాలు వెళ్తున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని, చివరికి సీఐ తన ఫోన్ నంబర్‌ను సైతం బ్లాక్ చేశారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు."నేను అంధుడిని అయినా ఆధారాలు సేకరించి



ఇస్తున్నాను.. మరి కళ్లున్న అధికారులు అన్నీ చూస్తూ ఎందుకు మౌనంగా ఉంటున్నారు?" అని నిలదీశారు. భోంపల్లి, కన్నాల ప్రాంతాల్లో జరుగుతున్న మొరం తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపించాలని, రాత్రి వేళల్లో మరియు వారాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కోరారు. అక్రమ రవాణాలో వాడుతున్న యంత్రాలు, టిప్పర్లను సీజ్ చేసి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అక్రమ దందా వెనుక కొంతమంది రాజకీయ నాయకులు, వారి వ్యక్తిగత సహాయకుల పలుకుబడి ఉందని, అందుకే అధికారులు చర్యలు తీసుకోవడానికి భయపడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సంబంధిత శాఖలతో ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ఆదాయానికి జరుగుతున్న గండిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పల్లె దవాఖానాలతో

ప్రజలకు మెరుగైన వైద్యం

లక్ష్మీపూర్‌లో పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా 25 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానను జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా పల్లె దవాఖానాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందుతోందని, జగిత్యాల వైద్యానికి హబ్‌గా మారుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో జగిత్యాల ఆసుపత్రి 730 పడకల ఆసుపత్రిగా రూపాంతరం చెందనుందని, మెడికల్ కళాశాలకు 50 కోట్లు మంజూరు కాగా విద్యార్థులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా నిలిచిందని తెలిపారు. నియోజకవర్గంలో అత్యధికంగా 15 పల్లె దవాఖానలు మంజూరు కాగా ఇప్పటివరకు 12 ప్రారంభించినట్లు వెల్లడించారు. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో 909 మంది దళితులకు,బీసీలకు 1,672, మైనార్టీలకు 239 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, జగిత్యాల మండలంలో 709 ఇళ్లకు గాను 251



దళితులకు దక్కాయని వివరించారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యం పథకం అమలు చేయడంతో పాటు,200 కోట్లతో 25 ఎకరాల విస్తీర్ణంలో 2,500 మంది విద్యార్థుల కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల కవిత,ఉప సర్పంచ్ సత్తిరెడ్డి,డిఎంహెచ్ ఓ సుజాత,ఎంపిడిఓ రమాదేవి,ఎమ్మార్వో హకీమ్,ఆత్మ చైర్మెన్ కాటిపెళ్ళి గంగారెడ్డి ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి డిప్యూటీ డిఎం హెచ్ఓ శ్రీనివాస్,డిఈ మిలింద్,మాజీ జడ్పీటీసీ లు ముస్కు ఎల్లారెడ్డి,పెండెం రాములు మాజీ ఏఎంసి చైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు చెరుకు జాన్ గంగన్న ,రాజిరెడ్డి,వెంకట్ రెడ్డి బాపిరెడ్డి రాజేష్ సర్పంచులు,వైద్య సిబ్బంది,రెవెన్యూ అధికారులు,మహిళ సంఘాల సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావానికి దక్కిన పురస్కారం..

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను కైవసం చేసుకున్న బీర్పూర్ గురువులు!

బీర్ పూర్ ప్రభాత వార్త. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా స్థాయిలో ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను బీర్పూర్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, మంజుల ధరణి, మరియు హేమలతలు అందుకున్నారు.విద్యాబోధనలో నిరంతరం శ్రమిస్తూ, విద్యార్థుల సమగ్ర వికాసానికి అంకితభావంతో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి గుర్తింపు పొంది మండల కీర్తికిరీటంలో మరొక రత్నాన్ని చేర్చారు. మండల కేంద్రంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న లక్ష్మీ నరసయ్య, అదే పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధుల్లో ఉన్న మంజుల ధరణి, అలాగే తుంగూరు గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా సేవలందిస్తున్న హేమలతల నిరంతర కృషి, క్రమశిక్షణ, సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ పురస్కారాలను ప్రకటించింది.ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి నాగభూషణం అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, పాఠశాల అభివృద్ధిలో వీరు చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. “బీర్పూర్ మండలంలోని ప్రతి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ నిరంతరం శ్రమిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారు. ప్రతి ఒక్కరి కృషి ప్రశంసనీయం“ అని ఎంఈఓ పేర్కొన్నారు. మా బాధ్యత మరింత పెరిగింది – ఉత్తమ ఉపాధ్యాయులు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల లక్ష్మీ నరసయ్య, మంజుల ధరణి, హేమలతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని, రాబోయే రోజుల్లో విద్యార్థుల భవిష్యత్తు కోసం, పాఠశాలల బలోపేతం కోసం మరింత శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వీరిని మండల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్తులు ఘనంగా అభినందించారు







సమాజ నిర్మాణ శిల్పులు ఉపాధ్యాయులే..

అక్షర ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

బీర్ పూర్ ప్రభాత వార్త. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ, క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులే సమాజానికి నిజమైన మార్గదర్శకులని అక్షర ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొల్వాయి గ్రామంలోని అక్షర హైస్కూల్లో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేవలం పుస్తకాల జ్ఞానానికే పరిమితం చేయకుండా, విద్యార్థులకు వినయ విధేయతలు, నైతిక విలువలు, మంచితనాన్ని నూరిపోస్తూ వారిని బాధ్యతాయుతమైన భవిష్యత్ పౌరులుగా తీర్చిదిద్దడంలో అక్షర పాఠశాల ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని కొనియాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. అక్షర పాఠశాల యాజమాన్యం తమ సేవలను గుర్తించి, దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించడం పట్ల ఉపాధ్యాయ బృందం సంతోషం వ్యక్తం చేస్తూ కరస్పాండెంట్ పైడి మారుతి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సంగంపల్లి గ్రామంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ సంగంపల్లి గ్రామంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయ బృందాన్ని గ్రామ సర్పంచ్ అంకతి మల్లయ్య ఘనంగా సన్మానించారు. విద్యారంగ అభివృద్ధికి,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఉపాధ్యాయులు అందిస్తున్న నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలువురు ప్రముఖులు పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. గురువుల మార్గదర్శకత్వం సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని పలువురు గ్రామస్తులు,పెద్దలు పేర్కొన్నారు.



విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శం

ప్రిన్సిపాల్ పి. గోపాల్

కొడిమ్యాల, ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అధ్యాపకుడిగా, ప్రొఫెసర్‌గా, వైస్‌చాన్స్‌లర్‌గా, ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా వివిధ బాధ్యతలు చేపట్టిన రాధాకృష్ణ జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బండ్ల భాస్కర్, అధ్యాపకులు చెలిమల జయపాల్ రెడ్డి, నాంపల్లి, ప్రమోద్ కుమార్, బాలకృష్ణారెడ్డి, అనిల్, తిరుపతి, నర్సయ్య, శ్యాంకుమార్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘన సన్మానం

కొడిమ్యాల, ప్రభాతవార్త: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొడిమ్యాలలో శనివారం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ హెచ్ఎం ప్రణీత ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ ఎల్. రమణ అభినందనలు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శాసనమండలి ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణను ఆయన జగిత్యాల నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్. రమణకు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్సీ ఎల్. రమణ అభినందించి, వర్తకుల సమస్యల పరిష్కారానికి సంఘం చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కమటాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా ఎలిమిల్ల చంద్రకాంత్, సహాయ కార్యదర్శిగా సామ సునీల్ కుమార్ ఎన్నికయ్యారు.





అన్నింటిలోకెల్ల నేత్రదానం గొప్పది

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : అన్ని దానాలలో కెల్లా నేత్రదానం గొప్పదని డా.భాస్కర్ మాడెకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ డాక్టర్ లు అన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డా.భాస్కర్ మాడెకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ లో 41 వ జాతీయ నేత్ర దాన పక్షోత్సవాల సందర్భంగా శనివారం హాస్పిటల్ కు వచ్చిన పేషేంట్స్ కు, వెంట వచ్చిన వారికి నేత్ర దానం గురించి అవగాహన కల్పించారు. నేత్రదానంతో మరొకరికి కంటిచూపు ప్రసాదించవచ్చన్నారు. మనిషి చనిపోయిన వెంటనే వారిని సంప్రదించాలని సూచించారు. నేత్ర దానం చేయాలని, చేపించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఇంజనీర్ కోల ఆన్నా రెడ్డి, హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

బాలికలలో రక్తహీనతను అరికట్టాలి

లయన్స్ ఇంటర్నేషనల్ ఉచిత సీబీపీ పరీక్షలు



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త: యువతులు, బాలికలలో హిమోగ్లోబిన్ లోపం సూచించే రక్తహీనతను అరికట్టేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని లయన్స్ ఇంటర్నేషనల్ మా జీ జిల్లా గవర్నర్ అనంతుల శివ ప్రాసాద్, మాజీ మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ హనుమండ్ల రాజి రెడ్డి అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320బి ఆధ్వర్యంలో వారి పుట్టినరోజును పురస్కరించుకొని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, శ్రీ సరస్వతీ శిశు మందిర్ లలో విద్యార్థినీలకు ఉచిత సీబీపీ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అవగాహన లేకపోవడం, రక్త పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల రక్తహీనతను గుర్తించలేకపోతున్నారన్నారు. తదుపరి వైద్య పరీక్షల అనంతరం వారికి అవసరమైన పోషకాహారం, చికిత్స, మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ఆరోగ్యవంతమైన బాలికలే, కుటుంబాలుగా, సమాజంగా నిర్మితమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ మోర భద్రేశం, ఉప గవర్నర్ గుంటుక చంద్ర ప్రకాష్, డా.ఎం.ఎల్.ఎన్ రెడ్డి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ప్రధానాచార్యులు మోర రణధీర్, క్లబ్ ప్రెసిడెంట్స్ ఎమ్ గంగాధర్, ఆర్.ప్రభాకర్ రెడ్డి, బి.రాజయ్య, పులాల శ్యామ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

సామాజిక బాధ్యతను

పెంపొందించుకోవాలి

లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : మంచి విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు మ్యాడం శివకాంత్ అన్నారు. శుక్రవారం ముకరంపురలోని పురాతన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన సేవలకు గుర్తింపుగా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. పర్యావరణ, పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచిస్తూ బట్ట సంచులను పంపిణీ చేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ ముక్కా శరత్ కృష్ణ, సెక్రటరీ బట్టు వినోద్, జాయింట్ సెక్రటరీ ఐత సూరజ్, గూడ ధర్మారెడ్డి, కార్యక్రమ చైర్మన్ సింగం రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వీధి విక్రయదారులకు రుణాలు అందేలా చర్యలు

సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు లోక్ కళ్యాణ్ క్యాంపులు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: లోక్ కళ్యాణ్ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు నిర్వహించే వీధి విక్రయదారుల ప్రత్యేక క్యాంపులను సమర్థవంతంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మెప్మా అధికారులను ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయంలో మెప్మా అధికారులు, సీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమాఖ్య సంఘాల ద్వారా కుట్టిస్తున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫాంలను త్వరగా పూర్తి చేసి, వాటి నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. అర్హులను గుర్తించి రుణాలు అందించడంతో పాటు రెండో విడత రుణగ్రహీతలకు క్రెడిట్ కార్డులు జారీ చేయాలన్నారు. వెండర్ల ప్రొపైలింగ్, కుటుంబ సభ్యుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. పిఎంఎస్విపై, పిఎంజెజెబివై వంటి పథకాలను వెండర్లకు వర్తింపజేయాలని తెలిపారు. పెండింగ్ చీరల పంపిణీ, ఆన్‌లైన్ ఫోటో క్యాప్చర్ పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో మెప్మా పీడీ స్వరూప రాణి, డీఎంసీ శ్రీ వాణి, టీఎంసీ సునీత, సీవోలు పాల్గొన్నారు.



ఏఐటీయూసీ మహాసభలను విజయవంతం చేయాలి

గొల్లపల్లి, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలకు బీడీ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం నాయకుడు శ్రీగాధ దేవదాసు పిలుపునిచ్చారు. శుక్రవారం గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో ఏఐటీయూసీ గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేవదాసు మాట్లాడుతూ.. మహాసభల్లో భాగంగా అంబేద్కర్ స్టేడియం నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్జిత్ కౌర్‌తో పాటు జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు.బీడీ కార్మికుల కు పీఎఫ్ కటాఫ్ తేదీ ఎత్తివేసి బీడీ కార్మికులందరికీ పెన్షన్ మంజూరు చేయాలన్నారు. ఆన్‌లైన్ సేవలను సరిచేయడం, రాజీనామా చేసిన కార్మికులకు రూ.7,500 పెన్షన్ అందించడం, కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయడం వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మహాసభల్లో గత కార్యక్రమాలపై సమీక్షతో పాటు భవిష్యత్ పోరాటాలపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వాసం మురళి, వడ్లకొండ బొంద్యాలు, రసమల్ల రాజయ్యతో పాటు బీడీ కార్మికులు పాల్గొన్నారు.





జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా కేంబ్రిడ్జ్ శ్రీనివాస్

జిల్లా కలెక్టర్, మేయర్ చేతుల మీదుగా అవార్డు అందజేత

మానకొండూర్,ప్రభాతవార్త: మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాల్లో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ దుంపటి శ్రీనివాస్ 18 ఏళ్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు, విద్యాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గౌరవం దక్కింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన దుంపటి శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైన్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, రాష్ట్ర ట్రస్మా గౌరవ అధ్యక్షుడు శేఖర్ రావు చేతుల మీదుగా ఘనంగా సన్మానం చేపట్టి, ఉత్తమ అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎంఈఓ రాపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిగురుమామిడి, ప్రభాత వార్త : నేడు ఆదివారం రోజున చిగురుమామిడి మండలం ముల్కనూర్ సబ్ స్టేషన్ పరిధిలో గల సబ్ స్టేషన్లో మరమ్మత్తుల పనులు ఉండటం వలన ఉదయం తొమ్మిది గంటలనుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఆయా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల గ్రామస్థులు సహకరించగలరని ఇందుర్తి సెక్షన్, చిగురుమామిడి సెక్షన్ ఇంచార్జి ఏఈ అన్వేష్ తెలిపారు.

టాటా లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించినట్లు ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పరి జయశ్రీ హాజరై ఉపాధ్యాయులను సన్మానించారనీ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో వారు అందిస్తున్న సేవలు సమాజ నిర్మాణంలో మరువలేనివని కొనియాడారు. టాటా బ్రాంచ్ మేనేజర్లు వీరస్వామి, ఆదర్శ్ కుమార్, చంద్రశేఖర్, వెంకటేష్ వర్మ, శ్రీకాంత్, నవీన్ గౌడ్, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



టెట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి...

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహించే టెట్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో టెట్ పరీక్ష నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఐదు సెంటర్లలో ఈనెల 8న, 9న రెండు రోజులు పరీక్షలు జరుగుతాయన్నారు. కంప్యూటర్ బేస్డ్ పరీక్ష కాబట్టి.. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఇబ్బందులు రాకుండా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, శానిటేషన్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద మందులు,ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలని వైద్య శాఖకు సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సిబ్బందిని నియమించి చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖను ఆదేశించారు. పరీక్ష నిర్వహణ సజావుగా సాగేలా ఫ్లయింగ్ స్క్వాడ్లను, అబ్జర్వర్లను నియమించినట్లు పేర్కొన్నారు.

ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా సాగర్



వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడిగా మండలములో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన బోయిని విద్యాసాగర్ శనివారం రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా నియామక పత్రమందుకొన్నారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన నియోజక వర్గ ఇంచార్జి ప్రణవ్,మండల నేతలైన రఘుపాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ తో పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.తనపై నమ్మకంతో పార్టీ బాధ్యత అప్పగించినందున ,బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపాడు.

పోచమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరణ



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: శ్రీ లోకమాత పోచమ్మ తల్లి దేవాలయం 64వ వార్షికోత్సవ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని జగిత్యాల ఆర్డీఓ పులి మధుసూదన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ నెల 8వ తేదీ మంగళవారం నుంచి 11వ తేదీ శుక్రవారం వరకు వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ఆశీస్సులు పొందాలని వారు కోరారు.

శ్రీ చైతన్య లో ఘనంగా ఇన్వెస్టియేటర్ సెర్మని



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్యూలం రెండవ బ్రాంచ్‌లో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలు ఘనంగా జరిగాయి.. వివిధ విభాగాలలో కెప్టెన్ వైస్ కెప్టెన్ లుగా ఎన్నికైన విద్యార్థులను జగిత్యాల పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పీ కరుణాకర్ అభినందించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు వారిని వివిధ రంగాలలో నేర్పరులుగా చాలా మంచి పరిణామం.. వారి యొక్క క్రమశిక్షణను , చదువును సామాజిక స్పృహ లాంటివి నేర్పే విధంగా ఇలాంటి కార్యక్రమాలు చేయడం మరియు బాల్యం నుండే వారిలో నాయకత్వ లక్షణాలు అలవర్చడం చాలా మంచి పరిణామం అని అందువలన విద్యార్థులలో బాధ్యత మరియు ప్రశ్నించే తత్వం సృజనాత్మకత పెరుగుతాయని ఈ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థకు అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, హై స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజు ,రెండవ బ్రాంచ్ ప్రిన్సిపాల్ సారిక, ఐపీఎల్ ఇంచార్జ్ కిరణ్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రదీప్, సీనియర్ ఉపాధ్యాయురాలు వనిత పి ఈ టి మమత మరియు ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

హరి అశోక్ కుమార్‌కు నంది పురస్కారం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రం లో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులుగా పిల్లల నిరాధరణకు గురైన వృద్ధులకు విశిష్ట సేవలందిస్తున్న, ఇటీవల పొగాకు నియంత్రణకు విశేషంగా కృషి చేస్తూ టుబాకో కంట్రోల్ హీరో అవార్డు పొందిన వివిధ సమాజ సేవలు చేస్తున్న రిటైర్డ్ తహసీల్దార్, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను తెలంగాణ సాంస్కృతిక శాఖ సహకారం తో గానకోకిల కళానికేతన్ జగిత్యాల 34 వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నంది పురస్కారం ను ఎమ్మెల్సీ ఎల్. రమణ, మాజీ మంత్రి జీవన్ రెడ్డిల చేతుల మీదుగా అందించి ఘనంగా సన్మానించారు. శుక్రవారం అర్ద రాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బి ఆర్. ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి, మాజీ జడ్ చైర్మన్ దావ వసంత సురేష్ ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ నాగ లక్ష్మి,, గానకోకిల వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, అధ్యక్షులు ఎలగంధుల రవి, ప్రధాన కార్యదర్శి పుప్పాల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం భారత మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సేవలు, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో వారి పాత్ర, సమాజ అభివృద్ధిలో విద్య యొక్క ప్రాధాన్యతను ఈ సందర్భంగా వివరించారు. విద్యార్థులు అధ్యాపకులుగా మారి బోధన చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కేశెట్టి తిరుపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు రిజ్వాన, జగన్, సునిత, శిల్ప, శ్రీలత, స్వరూప, విద్యార్థినులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న నూనావత్ రాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు ల ప్రదానోత్సవం జిల్లా కలెక్టర్ కార్యాలయ (ఐడిఓసి) సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖాధికారి కే.రాము అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కోరుట్ల యస్.ఆర్.ఎస్.పి గడి ప్రాథమిక పాఠశాలలో 365 విద్యార్థుల సంఖ్యకు, పాఠశాల అభివృద్ధి, నాణ్యమైన విద్య అందించడం కోసం విశేషంగా కృషిచేయడం, ప్రభుత్వ పాఠశాలపై తల్లిదండ్రులు, ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు చేసిన కృషిని గుర్తించిన జిల్లా విద్యాశాఖ నూనావత్ రాజును జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా ఎంపిక చేసింది. శనివారం నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్, జిల్లా విద్యాధికారి కె.రాము, జడ్పీ డిప్యూటి సిఈవో నరేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ ల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు నూనావత్ రాజు, మెమెంటో, ప్రశంసా పత్రం అవార్డు అందుకుని ఘన సన్మానం పొందారు. ఈ సందర్భంగా ఆర్యుపిపి జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, యస్సియస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నకుమల్ల నర్సయ్య, బిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శంకర్ బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు, తదితరులు అభినందనలు తెలిపారు.





ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం ప్రభుత్వ లక్ష్యం

జమ్మికుంట కాంగ్రెస్ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడి నియామకం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆశీస్సులతో, జమ్మికుంట టౌన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పాతకాల అనిల్ నియమితులయ్యారు. రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ... తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనకు దక్కిన గౌరవంగా భావిస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తూ, ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఆయన ఉద్ఘాటించారు.

కాంగ్రెస్‌లో భారీ చేరికలు...



1000 రోజుల పాలనకు ఇదే నిదర్శనం: నియోజక వర్గ ఇంచార్జి

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలము లో కాంగ్రెస్ పార్టీ దూకుడు కొనసాగుతుందని,శనివారంవీనవంక మండలం దేశాయిపల్లి ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమములో కోర్కల్ గ్రామ సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్,వార్డు సభ్యులు,కులసంఘాల అధ్యక్షులు ,వివిధ పార్టీలకు చెందిన 100 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరేందుకు నియోజక వర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు సాండ్ టాక్స్ కల్పించి జీవనోపాధి కల్పించారని,కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలు,నాయకులు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు

అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తా : ప్రణవ్

నియోజక వర్గ వ్యాప్తంగా అర్హులైన ప్రతి లబ్ధి దారునుకి,కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని ఓడితల ప్రణవ్ అన్నారు.సంక్షేమం,అభివృద్ధి రెండింటితో ప్రధానంగా ముందుకు వెళ్తున్నామని ,అధికారంలోకి 1000 రోజులైన సందర్భంగా పార్టీలో చేరడం శుభ పరిణామన్యాన్నారు.కోర్కల్ గ్రామాభివృద్ధికి కట్టుబడున్నామని, నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ కార్యక్రమములో వీణవంక మండల ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షుడు,మండల నాయకులు,మైనారిటీ నాయకులు,వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,సీనియర్ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులు పాటించాలి..

రైతులకు రకగ్నేషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం మల్యాల రైతువేదికలో శనివారం వ్యవసాయ శాఖ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) తరుపున రికగ్నిషన్ ప్రియర్ లెర్నింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్ మాట్లాడుతూ వరి కొయ్యకాలు కాల్చకుండా కొయ్యాకాలను నాచురల్ గ్యాస్ ప్లాంట్ కి పంపి దానితో పాటు ఆదాయం పొందవచ్చు అని , ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, పాడి పశువుల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎడిఎ సునీత మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదు అవుతున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందకుండా శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు. ఎల్నినో ప్రభావం వల్ల వాతావరణంలో వచ్చే మార్పులు పంటల పై దాని ప్రభావాన్ని వివరించారు. ఆయిల్ పామ్ సాగు, ప్రకృతి వ్యవసాయ వైపు రైతులు దృష్టి సారించాలని వివరించారు. అనంతరం పత్తి, వరి పంట సందర్శనలో భాగంగా పత్తి పంటలో సాగు యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్యం గురించి, వరిలో తడి పొడి విధానం అమలు చేసే పద్ధతిని పరిశీలించి రైతులకు అమలు చేసే విధానం తెలియచేశారు. వానకాలం సీజన్ పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే ద్వారానే నమోదు చేస్తునట్టు తెలిపారు. సాగు వివరాల నమోదు పరిశీలించి రైతులు వాలంటీర్లకు సహకారం అందించాలని తెలిపారు. కేవికే ప్రధాన శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వరి, పత్తి పంటలలో ఆశించే చీడ



పీడలు, నివారణ చర్యలపై బీటీ మరియు నాన్ బీటీ రకాలు మరియు వాటి వాడకం నివారణ చర్యలపై మరియు క్రిమి సంహారక మందుల స్ప్రే చేసెటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లీ. సూర్యనారాయణ, వ్యవసాయ విస్తరణ అధికారులు రాకేష్, మమత, సంగీత, మల్యాల సర్పంచ్ కొరకండ్ల స్వరూప శ్రీనివాస్, లక్ష్మాజిపల్లి సర్పంచ్ ముష్కే రేణుక కుమారస్వామి, వాగొడు రామన్నపల్లి సర్పంచ్ చింతం శీలత రాంబాబు, కనగర్తి సర్పంచ్ రామంచ సంపత్, మల్యాల సహకార సంఘం చైర్మన్ ఉప్పుల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ ఉడత వీరస్వామిలతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులుగా
ప్రవీణ, అంజన్న ప్రసాద్‌లు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; 2026వ సంవత్సరం కరీంనగర్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపీపీ ఎస్ నాగంపేట ప్రధానోపాధ్యాయులు పి ప్రవీణ, పీఎంశ్రీ ఎంపీపీఎస్ తనుగుల ప్రధానోపాధ్యాయులు కే అంజన్న ప్రసాద్ ఎంపికయ్యారు.కలెక్టర్ ఆడిటోరియంలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేసి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం నుండి ఎంఈఓ హేమలత వివిధ సంఘాల జిల్లా బాధ్యులు ఎస్టియు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కార్యవర్గ సభ్యులు సన్మాన కార్యక్రమంలో పాల్గొనీ జిల్లా ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ప్రవీణ,అంజన్న ప్రసాద్‌ను అభినందించి హర్షవ్యక్తంచేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యా యులను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు. ఉపాధ్యాయ దినోత్స్నవ సందర్భంగా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి యుపిఎస్ ఉపాధ్యాయ బృందమును వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జమ్మికుంట అధ్యక్షులు గుడివాడ వెంకట సతీష్, ప్రధాన కార్యదర్శి అయితు శ్రీనివాస్ , ట్రెజరర్ రేణి కుంట రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీరవెల్లి వేణుమాధవ్ వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారతి హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కమలాపూర్: ప్రభాత వార్త. మండల కేంద్రంలోని విశ్వభారతి హైస్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూ ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను ప్రతి విద్యార్థి స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వేడుకల్లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు గురువుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగించారు.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల నిర్వకులు మధుబాబు రాజకుమార్, శశికల, లావణ్య, ప్రవీణ్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

మాచనపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; జమ్మికుంట మండలంలోని మాచనపెల్లి



గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన పదిమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ప్రొజెటింగ్ కాపీలు గ్రామ సర్పంచ్ విజయకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రానున్న రోజుల్లో నిరుపేదలుగా ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని మాచనపెల్లి గ్రామ సర్పంచ్ విజయ్ కుమార్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచనపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి రవీంద్రావు వేల్పుల ప్రశాంత్ గుర్రపు సంపత్ రెడ్డి ముష్కి సదానందం ఇటుకల సదానందం వేల్పుల గణేష్ రంజిత్ అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్సీ కమలాపూర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

కమలాపూర్: ప్రభాత వార్త.సెప్టెంబర్ 5,ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ మండల వనరుల కేంద్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యారంగంలో విశేష సేవలు అందిస్తూ, విద్యార్థుల అభివృద్ధికి, పాఠశాలల ప్రగతికి కృషి చేస్తున్న 10 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించారు. బోధనలో నూతన పద్ధతులు అవలంబిస్తూ సమాజానికి సేవ చేస్తున్న వారిని గుర్తించి ఈ సత్కారం చేశారు. జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ కమలాపూర్ నుండి పీజీహెచ్ఎం ఏ.చంద్రకళ, ఎస్ఏ తెలుగు ఎం.అన్నపూర్ణ, జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ కమలాపూర్ నుండి సునీత గుండపనేని, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ఉప్పల్ నుండి ఎస్ఏ సోషల్ రేవతి, మర్రిపల్లిగూడెం ఎంపీపీఎస్ హెచ్ఎం, భీంపల్లి ఎంపీపీఎస్ నుండి ఎస్జీటీ జోష్న భక్తుల, పంగిడిపల్లి ఎంపీయూపీఎస్ నుండి ఎస్జీటీ వెంకట్రాం, ఎస్జీటీ కే.రజిని, టీజీ మోడల్ స్కూల్ కమలాపూర్ నుండి పీజీటీ తెలుగు టి.వీరేశం, జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ ఉప్పల్ సీఆర్పీ పి.శ్రీనివాస్ లను సన్మానించారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీధర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు నాగేంద్ర, సుభాష్, స్వర్ణలత, కరుణ, స్వప్న, పాల్గొన్నారు.



ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..

ఉపాధ్యాయులకు సీఐ చేతుల మీదుగా ఘన సన్మానం...

జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని జమ్మికుంట సీఐ సుదగాని రామకృష్ణ గౌడ్ అన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని శనివారం కొత్తపల్లిలోని గార్డియన్ స్కూల్ నందు ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ హాజరై ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని వృత్తులను సృష్టించే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ఉపాధ్యాయులు ప్రపంచానికి మార్గదర్శకులుగా ఉంటారని పిల్లలంతా ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు విని క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని సమాజంలో పేరు ప్రతిష్టలు పొందాలని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని శాలువా, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎల్‌పి ప్రెసిడెంట్ రహమాన్, నసిరుద్దీన్, యూసుఫ్,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పట్ల గురు భావంతో క్రమశిక్షణతో మెలగాలి..

ఇల్లందకుంట పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో విద్యార్థులచే వారి ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లంతకుంటలో ఉపాధ్యాయ దినోత్స వాన్ని విద్యార్థులు ఘనంగా ఏర్పాటు చేసి వారి గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్లీమ్ నస్రీన్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ లాగా మన పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు అందరూ చక్కగా విద్యను అభ్యసించి తల్లిదండ్రుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల క్రమశిక్షణతో మేలిగి మంచి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వేణు మాట్లాడుతూ మైసూర్ విశ్వవిద్యాలయం నుండి కలకత్తా విశ్వవిద్యాలయం నాకు సర్వేపల్లి రాధాకృష్ణన్ బదిలీపై వెళ్తుండగా అప్పటి పరిస్థితులకు అనుగుణంగా అక్కడి ప్రొఫెసర్ మరియు విద్యార్థులు బండిని రప్పించి సర్వేపల్లిని రైల్వే స్టేషన్ వరకు సాగనంపడానికి ప్రయత్నం చేయడం జరిగినదన్నారు. అప్పుడు విద్యార్థులు అది గమనించి గుర్రపు పండితునటువంటి గుర్రాలను తొలగించి విద్యార్థులే ఆ గుర్రపు బండిని స్వయంగా రైల్వే స్టేషన్ వరకు లాగి తీసుకపోవడం జరిగినదని అలాగే విద్యార్థులు ఉపాధ్యాయుల పట్ల గురు భావంతో క్రమశిక్షణతో మెలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే. జయప్రకాష్, సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమిరెడ్డి, జి. అన్నపూర్ణ, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, రాధిక రాణి, శైలజ, ఎం. ఐలయ్య, ఆర్. దేవేందర్, యు. లక్ష్మణాచారి, ఎం. స్రవంతి, డి. పరమేశ్వర్, వనిత, వినీత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి ప్రతిపక్షాలకు మింగుడుపడటం లేదు

అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతున్న పెద్దపల్లి

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లిలో ఘనంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన సంబరాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి ప్రతిపక్షాలకు మింగుడుపడటం లేదని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్ నుంచి జెండా చౌరస్తా వరకు ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలవుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని గుర్తు చేశారు. రైతుల నుంచి గింజ కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తనదేనని, రాష్ట్రవ్యాప్తంగా 1540 కోట్ల రూపాయల సన్న ధాన్యం బోనస్ ఇస్తే, పెద్దపల్లి నియోజకవర్గంలో 80.68 కోట్ల రూపాయలను రైతులకు బోనస్ కింద చెల్లించామని వివరించారు. వరంగల్ డిక్లరేషన్ హామీ మేరకు 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ అమలు చేసి, తిరిగి బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించామని పేర్కొన్నారు. బీఆరఎస్ పదేళ్ల పాలనలో ఏనాడైనా రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారా అని ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణంపై బీ ఆర్ ఎస్ అక్కసు వెళ్లగక్కుతోందని, ఆరోగ్యశ్రీ పరిధిని 5 నుంచి 10 లక్షల రూపాయలకు పెంచామని చెప్పారు. గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, మొదటి విడతలో 3 వేల ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, మరో 10 రోజుల్లో రెండో విడత లబ్ధిదారుల ఎంపిక చేపడతామని వెల్లడించారు. పెద్దపల్లి బైపాస్ రోడ్డు కోసం 88 కోట్ల రూపాయలు విడుదల చేయించామని, మరో 80 కోట్ల రూపాయలు భూసేకరణకు మంజూరు కానున్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిని 50 నుంచి 100 పడకలకు విస్తరించి 53 కోట్లతో పనులు చివరి దశకు చేర్చామని, రాష్ట్రంలోనే ఈ ఆస్పత్రి వైద్య సేవల్లో నంబర్ వన్ గా ఉందని ప్రశంసించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ నియోజకవర్గంలో ఆర్వోబీ పనులు నత్తనడకన సాగుతుంటే, పెద్దపల్లిలో మాత్రం ఆర్వోబీ పనులు పూర్తి దశకు చేరి రెండు మూడు నెలల్లో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మహిళలకు గతంలో 3100 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టిన బీఆరఎస్ నేతలు అసత్య ప్రచారాలు మానివేయాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్‌లు నూగిల్ల మల్లయ్య, బిరుదు కృష్ణ, కౌన్సిలర్స్ గుజ్జుల కుమార్, మొల్మూరి కమల్, కొమ్ము సుధాకర్, పిఏసిఎస్ చైర్మన్ ముత్యాల నరేష్, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ కట్కూరి సుధాకర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ బూతగడ్డ సంపత్, మస్రత్ పాల్గొన్నారు.



అనాథ బాలిక సంధ్య ఎంబీబీఎస్ సాధన అభినందనీయం కలెక్టర్ కోయ శ్రీహర్ష

వైద్య విద్యలో సీటు సాధించిన సంధ్యకు ఘన సన్మానం, అభినందనలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తబిత ఆశ్రమంలో చిన్నతనం నుంచి ఆశ్రయం పొందుతూ చదువుకున్న అనాథ బాలిక వి. సంధ్య తన కృషితో ఎంబీబీఎస్ సీటు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రశంసించారు. తబిత ఆశ్రమంలో ఒకటో తరగతి నుంచి విద్యాభ్యాసం సాగించిన సంధ్య ఇంటర్మీడియట్‌లో 955 మార్కులు సాధించగా, డాక్టర్ కావాలనే ఆమె కల నెరవేరేందుకు కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపారు. సంధ్యకు నీట్ ఆన్‌లైన్ కోచింగ్‌తో పాటు చదువుకు కావాల్సిన అన్ని వసతులు, సహాయ సహకారాలు అందేలా చూశారు. ఆశ్రమంలోనే ఉంటూ ఆన్‌లైన్ ద్వారా కఠినంగా శ్రమించిన సంధ్య మంచి ప్రతిభతో భూపాలపల్లి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటును కైవసం చేసుకున్నారు. తనకు లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విజయం సాధించిన సంధ్యను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా అభినందించారు. అనాథాశ్రమంలో పెరిగి వైద్య విద్య సాధించడం సాధారణ విషయం కాదని, ఆమె ఎంబీబీఎస్ పూర్తి అయ్యే వరకు అవసరమైన సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. విద్యార్థులు గట్టి పట్టుదలతో లక్ష్యాలను నిర్దేశించుకుంటే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. తబిత ఆశ్రమంలో ఉంటున్న మిగతా పిల్లలు కూడా సంధ్యను రోల్ మోడల్‌గా తీసుకుని చదువులో రాణించాలని, పిల్లల విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కష్టపడే తత్వం ఉంటే ప్రతిభ గల పేద విద్యార్థులు కూడా అత్యున్నత స్థాయికి చేరుకోవచ్చని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యం

టీజీఈ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్

పెద్దపల్లి ఐడీఓసీ కాంప్లెక్స్‌లో టీజీఈ జేఏసీ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉద్యోగుల హక్కుల సాధనే లక్ష్యంగా ఉద్యమ శంఖారావం పూరించాలని టీజీఈ జేఏసీ పెద్దపల్లి జిల్లా చైర్మన్ బొంకూరి శంకర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మహాధర్నా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీజీఈ జేఏసీ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం శనివారం ఐడీఓసీ కాంప్లెక్స్‌లోని రూమ్ నెం. 329లో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మిక సంఘాల సమన్వయంతో భారీ ఎత్తున హైదరాబాద్‌కు తరలివెళ్లే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. శాఖల వారీగా, సంఘాల వారీగా ఉద్యోగుల సమీకరణ, బస్సుల ఏర్పాటు, మండలాల వారీ బాధ్యతల కేటాయింపు, ప్రచార కార్యక్రమాలు, సమన్వయ కమిటీల ఏర్పాటు తదితర అంశాలపై స్పష్టమైన కార్యాచరణ రూపొందించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 8న కరీంనగర్‌లో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల సన్నాహక సమావేశంకు రాష్ట్ర జేఏసీ నాయకులు హాజరవుతున్నందున అన్ని సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నిర్ణయించారు. అనంతరం టీజీఈ జేఏసీ జిల్లా నాయకుల సమక్షంలో ఛలో హైదరాబాద్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. సెప్టెంబర్ 10న పెద్దపల్లి జిల్లా నుంచి వేలాది మంది ఉద్యోగులు హైదరాబాద్ మహాధర్నాకు తరలివెళ్లేలా ప్రతి శాఖలో విస్తృత ప్రచారం నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ ఉద్యమంలో ప్రతి ఉద్యోగి బాధ్యతగా పాల్గొనాలని, పెండింగ్ పీఆర్సీ, డీఏ బకాయిలు, సీపీఎస్ రద్దు ఓపీఎస్ అమలు, పెండింగ్ బిల్లుల చెల్లింపు, హెల్త్ కార్డు సమర్థవంతమైన అమలు, పదోన్నతులు, బదిలీలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10 మహాధర్నాను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీ జే ఏ సీ కన్వీనర్ తూము రవీందర్, టీ జీ ఓ కార్యదర్శి సురేష్, యుటిఎఫ్ లక్ష్మణ్, టీ పి టి ఎఫ్ పోచయ్య, టీ ఎస్ పి ఆర్ టి యు చల్లటి శ్రీనివాస్, కిషన్, కండి సారయ్య రాష్ట్ర కార్యదర్శి, టీఎన్జీఓ సంఘం నుండి కొమరయ్య, అనిత, ఆడెపు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్, ప్రవీణ్, సౌమ్య, శిల్ప, నూకల శంకర్, పవన్, ప్రేమ్, సాధిక్, టీజీఈ జేఏసీలోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్, కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి కళాశాల ప్రిన్సిపాల్ జి. రవీందర్ రెడ్డి

పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఉపాధ్యాయుల సేవలు ఎప్పటికీ మరువలేనివని కళాశాల ప్రిన్సిపాల్ జి. రవీందర్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురుపూజోత్సవంగా ఘనంగా నిర్వహించారు. జి. రవీందర్ రెడ్డితో పాటు జూనియర్ లెక్చరర్ శ్రీనివాస్, ఎనఎసఎస్ పీఓ కే. సదయ్య, నరసింహ రాజు, రాజేందర్, ఝాన్సీదేవి, రవి తదితరులు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రను కొనియాడుతూ ఉపన్యాసాలు ఇస్తూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాలలోని అధ్యాపకులను విద్యార్థులు ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 50 మంది విద్యార్థులతో పాటు ఎనఎసఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.

విద్యారంగంలో వ్యవస్థీకృత మార్పులతోనే అద్భుత ఫలితాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: విద్యారంగంలో వ్యవస్థీకృత మార్పులతోనే అద్భుత ఫలితాలు సాధించగలిగామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నలభై ఏళ్ల కిందటి విద్యా వ్యవస్థకు, నేటి డిజిటల్, టెక్నాలజీ యుగంలోని విద్యకు మధ్య భూమ్యాకాశాలంత తేడా ఉందని, కాలంతో పాటు మారుతున్న పరిస్థితులకు తగినట్లుగా మన విద్యా విధానాన్ని కూడా మార్చుకోవాలని పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లాలో ఏ ఒక్క వ్యక్తి పైనో ఆధారపడకుండా, పటిష్టమైన వ్యవస్థ ద్వారానే విద్యా రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలనేదే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఎవరైనా అధికారులు అందుబాటులో ఉండకపోయినా విద్యా శాఖ మాత్రం ఎప్పుడూ సమర్థవంతంగా పనిచేసేలా బలమైన విధివిధానాలు రూపకల్పన చేసుకున్నామని తెలిపారు. తాము ఎప్పుడూ కేవలం మార్కులు, ర్యాంకుల వెంట పడలేదని, ముందుగా బోధనా ప్రక్రియను, బేసిక్స్‌ను బలోపేతం చేయడంపైనే ప్రధానంగా దృష్టి పెట్టామని, పద్ధతి సరిగ్గా ఉంటే ఫలితాలు అవే వస్తాయని వివరించారు. గడిచిన రెండున్నర సంవత్సరాలుగా జిల్లాలోని హెచ్ఎంలు, ఎంఈవోలు మరియు ఉపాధ్యాయులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతూ విద్యా ప్రమాణాలను పెంచేందుకు సరైన చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.ఎం. షేక్, సెక్టోరియల్ అధికారి మల్లేశం, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



యూజీడీ పనులపై
సీబీఐ, ఈడీకి సీపీఐ ఫిర్యాదు

నిధుల కేటాయింపు, పనుల అప్పగింతపై విచారణకు డిమాండ్

టెండర్ల ప్రక్రియపై అనుమానాలున్నాయని నాయకుల ఆరోపణ



గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులకు సంబంధించి నిధుల కేటాయింపు, టెండర్ల ప్రక్రియ, పనుల నాణ్యతపై విచారణ జరిపించాలని కోరుతూ సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, నగర కార్యదర్శి కే.కనకరాజు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కార్పొరేషన్‌కు వచ్చిన సుమారు రూ.16 కోట్ల స్టాంపు డ్యూటీ నిధులను యూజీడీ పనులకు మళ్లించి వినియోగించారని వారు పేర్కొన్నారు. పనులకు సంబంధించిన ఏడు ప్యాకేజీలను బహిరంగ టెండర్ల ప్రక్రియలో కాకుండా పరిమితంగా కాంట్రాక్టర్లకు అప్పగించారని ఆరోపించారు. పనుల అంచనా వ్యయం, టెండర్ ధరల మధ్య వ్యత్యాసంపై కూడా విచారణ జరపాలని ఫిర్యాదులో కోరినట్లు తెలిపారు.యూజీడీ పనుల్లో నాణ్యతా ప్రమాణాలపై తమకు అభ్యంతరాలున్నాయని, సంబంధిత అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పనుల కేటాయింపులో స్థానిక కాంట్రాక్టర్లకు తగిన అవకాశం కల్పించడం లేదని వారు ఆరోపించారు.విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత ఏడు ప్యాకేజీలకు సంబంధించిన బిల్లుల చెల్లింపును నిలిపివేయాలని, పనుల నాణ్యతను సాంకేతికంగా పరిశీలించాలని సీపీఐ నాయకులు కోరారు. అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ ఫిర్యాదుపై అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని తెలిపారు.కార్పొరేషన్‌లో అభివృద్ధి పనుల కేటాయింపు, కాంట్రాక్టుల విషయంలో కమిషన్ వ్యవహారం జరుగుతోందన్న ఆరోపణలు కూడా వారు చేశారు. ఈ ఆరోపణలపై సంబంధిత కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధుల వివరణ అందుబాటులోకి రాలేదు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తాళ్లపల్లి మల్లయ్య, నగర నాయకులు శనిగరపు చంద్రశేఖర్, ఆసాల నవీన్, అబ్దుల్ కరీం, రాణవేణి సుధీర్‌కుమార్, సాధుల శివ, పోతరాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





కృష్ణవేణి పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవం

గోదావరిఖని, ప్రభాతవార్త: .కృష్ణవేణి పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించగా.. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ వంటి అంశాలను అనుభవపూర్వకంగా నేర్చుకున్నారు.పాఠశాలలో 15 ఏళ్లుగా సేవలందిస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులను యాజమాన్యం ఎక్సలెన్సీ సర్వీస్ అవార్డులతో సత్కరించింది. మెమెంటోలు, శాలువాలతో గౌరవించింది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు విలువలు, క్రమశిక్షణ, దేశభక్తి వంటి సద్గుణాలను విద్యార్థుల్లో పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.





సికింద్రాబాద్-కాగజ్‌నగర్ ప్రత్యేక రైళ్లు

గోదావరిఖని, ప్రభాతవార్త: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా సికింద్రాబాద్-కాగజ్‌నగర్ మధ్య రెండు అన్‌రిజర్వ్‌డ్ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. రైలు నం. 07235 సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 12.10 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.30 గంటలకు కాగజ్‌నగర్ చేరుతుంది. రైలు నం. 07236 కాగజ్‌నగర్ నుంచి సాయంత్రం 6 గంటలకు బయలుదేరి రాత్రి 11.15 గంటలకు హైదరాబాద్ చేరు కుంటుంది. చర్లపల్లి, భువనగిరి, జనగామ, కాజీపేట, జమ్మికుంట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ రోడ్ స్టేషన్లలో రైళ్లు ఆగుతాయి. అన్ని బోగీలు సాధారణ తరగతికి చెందినవేనని అధికారులు తెలిపారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా రాజకీయ వేదిక



కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త : రాజ్యాధికారమే లక్ష్యంగా హైదరాబాదులో రాజకీయ వేదిక ఏర్పాటు చేయబోతున్నామని ఆ వేదిక నిర్వాహకులు చెన్నకేశవులు సడవేనా అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చిన బడుగు బలహీన వర్గాల బతుకులు మారడం లేదని అందుకే ఒక వేదిక ఏర్పాటు చేయబోతున్నాము అన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి సామాజిక న్యాయం, పారదర్శక పాలన నిస్వార్థ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసేందుకు బడుగు బలహీన వర్గాలు ఏకం కావాలని ఆయన సూచించారు. కుల మతాలు లేకుండా సామాజిక సేవే లక్ష్యంగా పనిచేయడం ఈ రాజకీయ వేదికలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి అన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు, రైతులు కార్మికుల సంక్షేమ లక్ష్యంగా పని చేసేందుకు మేము నిర్వహించే రాజకీయ వేదికకు అన్ని నియోజకవర్ గర్గాల నుంచి అధిక సంఖ్యలో రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అన్ని జిల్లాలు తిరగడం జరుగుతుందని ఆ తదుపరి రాజకీయ వేదిక కోసం తేదీని ప్రకటిస్తాము అన్నారు.
జ్ఞాన మార్గదర్శి సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం

కార్మిక హామీలను
అమలు చేయాలని డిమాండ్

రూ.60 వేల కోట్ల బకాయిలు చెల్లించాలంటూ నినాదాలు

గోదావరిఖని, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం జీడీకే2 ఇంక్లైన్ వద్ద ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. కార్మికులకు ఇచ్చిన సొంతింటి పథకం, 250 గజాల స్థలం, పెర్క్పై ఐటీ మినహాయింపు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణికి రావాల్సిన రూ.60 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. గుర్తింపు సంఘం పదవీకాలం ముగిసినందున వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీబీజీకేఎస్ నేతలు మాదాసు రామమూర్తి, నూనె కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్ర గ్రంథాలయ
పాలకుడు యునుస్ ఖాద్రి

పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా 139వ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త: భారతీయ సమాజానికి జ్ఞాన మార్గదర్శిగా నిలిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమని జిల్లా కేంద్ర గ్రంథాలయ పాలకుడు యునుస్ ఖాద్రి అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 139వ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన విద్యా రంగానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సీహెచ్. స్వరూప, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



గురువులకు ఘన సన్మానం

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యక్రమం

మట్టి విగ్రహాలపై అవగాహన

ఉపాధ్యాయుల సేవలకు గుర్తింపు

పర్యావరణ పరిరక్షణపై పోస్టర్ ఆవిష్కరణ

గోదావరిఖని,ప్రభాతవార్త:సప్తగిరి కాలనీలోని శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువులను సన్మానించారు. పరికిపండ్ల నరహరి (ఐఏఎస్) సేవా స్ఫూర్తితో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటోలతో గౌరవించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను వినియోగించాలని సూచించే పోస్టర్‌ను ముఖ్య అతిథి జంగపల్లి రమాదేవి, పాఠశాల ప్రిన్సిపల్ శివకీర్తి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ ఫౌండేషన్ మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఫౌండేషన్ సభ్యులు లంక సురేష్, శివచారి మాట్లాడుతూ గురువులను గౌరవించడం విద్యార్థుల బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



సామాజిక విలువలు, క్రమశిక్షణ అంశాలు బోధించాలి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని 37 మంది ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడంతో మిగతా వారికి మార్గదర్శకంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రుల తరువాత విద్యార్థులపై ప్రభావం చూపేది ఉపాధ్యాయులేనని స్పష్టం చేశారు. సర్వేపల్లి రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, మహాత్మా జ్యోతి రావు పూలే దంపతుల బోధనలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న వారికి మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. టీచర్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. ఉదయం పూట టిఫిన్ అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. విద్యకు అధిక ప్రాధాన్యంరాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే 11 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారని వెల్లడించారు. ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో రెండు స్కూళ్లు రానున్నాయని



వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు ప్రారంభించామని వివరించారు. విద్యార్థులకు రోల్ మోడల్ టీచర్లువిద్యార్థులకు టీచర్లు రోల్ మోడల్ అని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తాను టీచర్స్ డే రోజు జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తాను ఆరో తరగతిలో పద్యం, స్పీచ్ ఇవ్వడం మరిచిపోలేని అనుభూతి అని గుర్తు చేశారు. అప్పటి తమ మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఖర్గోన్ జిల్లా కలెక్టర్ ను కలిసి ఆమె మాటలతో స్ఫూర్తి పొందానని వివరించారు. ప్రతి ఏడాది జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం రోజున అదే విషయం గుర్తుకు వస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లాలో ఉపాధ్యాయులు ఎంతో చక్కగా విధులు నిర్వర్తించి , ప్రక్రియ సాఫీగా సాగేలా సహకారం అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా విద్యాధికారి మొండయ్య, కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతంను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు చరణ్..



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన మెడ కొక్కుల చరణ్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడికి చరణ్ శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు.చరణ్ కు సంగీతం శ్రీనివాస్ అభినందనలు తెలిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్,కాంగ్రెస్ నాయకులు ఆసరి బాలరాజు యాదవ్,సత్తు శ్రీనివాస్ రెడ్డి,గట్టు లింగారెడ్డి,చిట్యాల వెంకన్న,సిరిసిల్ల మహేష్,పురసాని నాగరాజు,బాబోలి తదితరులు పాల్గొన్నారు..

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మల్లప్ప కుంట వద్ద తీవ్రంగా ఉన్న లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా 100 కె వి ఏ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.శనివారం ఈ ట్రాన్స్ ఫార్మర్ ను సర్పంచ్ మోర లక్ష్మీరాజం,విద్యుత్ శాఖ డి ఈ అంజయ్య ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు చాలా కాలంగా లో ఓల్టేజ్ తో ఇబ్బంది పడుతున్నారని,తమ విజ్ఞప్తి మేరకు విద్యుత్ శాఖ స్పందించి నూతన ట్రాన్స్ ఫార్మర్ ను మంజూరు చేయడం హర్షణీయమన్నారు.దీంతో ఆ ప్రాంత వినియోగదారులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, ఏ డి ఈ గోపీనాథ్,ఏ ఈ మధుకర్,వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

శుభోదయ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..



తంగళ్లపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని 1962 నుండి ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. రాధాకృష్ణన్ గొప్ప ఉపాధ్యాయుడు,తత్వవేత్త గా,దేశ మొదటి ఉప రాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలందించారని కొనియాడారు. విద్యార్థులలోని అజ్ఞానాన్ని తొలగించి, వారిని డాక్టర్లు, ఇంజనీర్లు,లాయర్లుగా తీర్చిదిద్ది సమాజానికి మార్గదర్శకులుగా నిలిపేది ఉపాధ్యాయులేనని అన్నారు. అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు కసరత్తు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆదేశం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి పనులు, ఇతర



నిర్మాణ అవసరాల నిమిత్తం ఇసుక కొరత లేకుండా చూసేందుకు నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు కసరత్తు ముమ్మరం చేయాలని కలెక్టర్ గరిమా అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆమె అధ్యక్షతన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. ప్రభుత్వ, వాణిజ్య నిర్మాణాలకు అవసరమైన ఇసుకను నిరంతరం అందుబాటులో ఉంచేందుకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొత్త రీచ్‌ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను అధికారులు పరిశీలించారు. మైనింగ్, నీటిపారుదల, భూగర్భ జలాలు, రెవెన్యూ, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో చేపట్టిన పరిశీలన నివేదికలపై సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. సమావేశంలో టీజీఎండీసీ పీవో శ్రీనివాస్, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి కుమార్, నీటిపారుదల శాఖ అధికారులు ప్రశాంత్, కిశోర్ కుమార్, సిరిసిల్ల పురపాలక కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్లు మహేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

బస్వాపూర్‌లో కన్నుల పండువగ ఉట్టి ఉత్సవం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండలం బస్వాపూర్ గ్రామంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ని



పురస్కరించుకుని గ్రామ యూత్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పుర్మాని రాజ శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ అనిల్,వార్డు సభ్యులు సజ్జనం ప్రశాంత్,పసుల ప్రవీణ్,పావని రాజు,భవాని నవీన్ హాజరయ్యారు.గ్రామంలోని యువత,చిన్నారులు ఉట్టి కొట్టేందుకు పోటీపడగా గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను తిలకించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి సంప్రదాయ వేడుకలు గ్రామంలో ఐక్యతను,యువతలో ఉత్సాహాన్ని పెంచుతాయని అన్నారు.కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి,నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు పొన్నం ప్రవీణ్, బాబు అన్నవేణి, నాగరాజు,వంకాయల శివ,నవీన్,సాయి,అనిల్, లడ్డూ,కమలాకర్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

సిరిసిల్ల చేనేత కళాకారుల ప్రతిభ అద్భుతం

నల్ల విజయ్ మగ్గాలను పరిశీలించిన కేటీఆర్

అధికారంలోకి వచ్చాక కర్మాగారం అందిస్తామని హామీ

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: సిరిసిల్ల నేతన్నల నైపుణ్యం ప్రపంచానికే ఆదర్శమని, అగ్గిపెట్టెలో పట్టే చీరలను నేసేంతటి అద్భుత ప్రతిభావంతులు ఇక్కడ ఉండటం గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ కొనియాడారు. పట్టణంలోని బీవై నగర్‌లో ప్రముఖ చేనేత కళాకారుడు నల్ల విజయ్ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన చేనేత మగ్గాలను కేటీఆర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆధునిక చిప్స్ జకార్డ్ టెక్నాలజీ ఆధారంగా బంగారం, వెండి జరీలతో నేస్తున్న వెండి వెన్నెల్ల చీరల ఉత్పత్తి



విధానాన్ని, మగ్గాల పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో మరమగ్గాలు అందుబాటులోకి వచ్చినా, చేనేత కళాకారులు సాంకేతికతను జోడించి నిరంతరం కొత్త ప్రయోగాలు చేస్తూ నాణ్యమైన ఉత్పత్తులను అందించడం అభినందనీయమన్నారు. సాంకేతికతతో కూడిన సరికొత్త ఆవిష్కరణలతో చేనేత రంగానికి ప్రత్యేక గుర్తింపు తెస్తున్న నల్ల విజయ్ నైపుణ్యాన్ని కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే విజయ్ ప్రతిభను ప్రోత్సహించేందుకు అత్యాధునిక కర్మాగారాన్ని కేటాయిస్తామని ఈ సందర్భంగా కేటీఆర్ హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయులకు కవ్వంపల్లి సారీ చెప్పాలి.. రసమయి ఫైర్

తిమ్మాపూర్,ప్రభాత వార్త :

గురుపూజ దినోత్సవం రోజున ఉపాధ్యాయులను అవమాన కలిగే విధంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడారని, రసమయి బోడి టీచర్ ఉద్యోగం అంటూ మాట్లాడడం పూర్వ ఉపాధ్యాయునిగా కలిచి వేసిందని.. తన వల్ల ఉపాధ్యాయ వృత్తిని అవమానపరిచిన కవ్వం పల్లి తరపున తాను క్షమాపణ చెబుతున్నట్లు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తనను విమర్శించే క్రమంలో తాను చేసిన ఉద్యోగాన్ని బోడి టీచర్ అనడం ఉపాధ్యాయ వృత్తికే కలంకమన్నారు. టీచర్ గా పని చేసిన రసమయి బాలకిషన్ అంటే ఏమనుకుంటున్నావు అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఇలాంటి అహంకారమైన మాటలు ఏ వ్యక్తి కూడా ఇలా మాట్లాడరని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టీచర్లకు ఉపాధ్యాయులకు క్షమాపణ చెప్పకపోతే ఊరుకోమని హెచ్చరించారు. 20 ఏళ్ల నియోజకవర్గంలో అందరి కాళ్ల మొక్కుతూ తిరిగితే ఒక్కసారి అవకాశం ఎమ్మెల్యేగా వచ్చిందని, ఇంత అహంకారం పనికిరాదని రసమయి సూచించారు. కవ్వంపల్లి సత్యనారాయణ చంద్రబాబు మోచేతి నీళ్ల తాగుతూ ఉన్న సమయంలో తాను టీచరుగా, తెలంగాణ ఉద్యమకారునిగా, సాంస్కృతిక సారథిగా ఎంతోమందికి దిశ నిర్దర్శనం చేసిన ఉపాధ్యాయుడినేనని చెప్పారు. గోసి గొంగడి వేసుకొని తాను పాట పాడి కాలు కదిపితే ఊరంతా కదిలిందని గుర్తు చేశారు. కవంపల్లి పుట్టకముందే తాను రేడియోలో పాటలు పాడానని, అయనకు టీవీ లేని సమయంలోనే దూరదర్శన్లో ప్రోగ్రాం చేశానని, ఎమ్మెల్యే కాకముందే ఆనాడే రెండు కోట్లు పెట్టి సినిమా తీశానని చెప్పారు. తల్లిదండ్రులు కష్టపడి డాక్టర్ను చేస్తే వారికి తిండి పెట్టని కొడుకు కవ్వంపల్లి అని విమర్శించారు.



నీవల్ల గుండ్లపల్లి రాజేందర్ రెడ్డి చనిపోతే ఆదుకుంటానని చెప్పి ఇప్పటివరకు అటువైపు వెళ్లలేదని, చెప్పుతో కొట్టమంటావా అని సూటిగా అడిగారు. ప్రతిదానికి అడుక్కుతినే నువ్వు నన్ను అవినీతిపరుడని విమర్శించడం విడ్డూరమన్నారు. ఎవరు ప్రశ్నించినా ఆత్మహత్యలు, గుండెలు పగిలేలా చేయడమే నీ పని అని.. ఏం మాట్లాడినా కేసులు పెట్టిస్తున్న నీ శకం ముగిసిందని, ఇకనైనా మారాలని హితువు పలికారు. తన పైన విమర్శలు చేయాలంటే సభలు పెట్టుకోవాలి కానీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గన్నేరువరం డబుల్ రోడ్డు సంగతి ఏంది అని ప్రశ్నించారు. నాడు రోడ్డును రాజకీయంగా మలుచుకున్న నువ్వు ఇప్పుడు ఏం చేస్తున్నావని అడిగారు. పచ్చునూరులో 20 ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. భావితరాన్ని ముందుకు నడిపించే ఉపాధ్యాయులకు క్షేమాపణ చెప్పాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, గంప వెంకన్న, పొన్నం అనిల్, నాయిని వెంకట్ రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, వంతడుపుల సంపత్, తాట్ల తిరుపతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కేంబ్రిడ్జ్ స్కూల్లో
ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమా లలు, పుష్పగుచ్ఛాలతో సన్మానం చేపట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దుంపటి అంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



ప్రమాదకరంగా విద్యుత్ స్థంభం

చిగురుమామిడి, ప్రభాత వార్త : చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామం లోని ఓ వీధిలో విద్యుత్ స్థంభం విరిగి పోవటానికి సిద్ధంగా ఉన్నదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఎన్ని సార్లు విద్యుత్ సిబ్బంది కి చెప్పినప్పటికి ఫలితం లేకపోయిందని వారు అంటున్నారు. ఒకవేళ హఠాత్తుగా స్థంభం విరిగి ఇండ్ల మీద పడితే ప్రమాదం తీవ్ర స్థాయిలో ఉంటుందని అంటున్నారు. పై సమస్య ను గుర్తించి వెంటనే స్థంభం మరామ్మత్తు పనులు చేపట్టాలని, నూతన స్థంభం ఏర్పాటు చేయాలని గాగిరెడ్డిపల్లి గ్రామస్థులు కోరుతున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై
బీఆర్ఎస్ విమర్శలు విడ్డూరం
ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, ప్రభాతవార్త : కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం మాట అటుంచితే, గత బీఆర్ఎస్ పాలకులు కనీసం రేషన్ కార్డుల్లో అదనపు పేర్లను నమోదు చేయడం, తప్పుల సవరణలు చేయడం కూడా చేయలేకపోయారని, అలాంటి వారు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో మండలానికి చెందిన 100 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, 53 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. కుటుంబంలో కొత్తగా సభ్యులు చేరినా వారి పేర్లను రేషన్ కార్డుల్లో నమోదు చేయలేదని, కార్డుల్లో ఉన్న తప్పులను సవరించేందుకు కూడా అవకాశం కల్పించలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి రేషన్ కార్డుల జారీ, సవరణల ప్రక్రియను చేపడుతోందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కవ్వంపల్లి తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేస్తున్నామని అన్నారు. అలాగే ఆడపిల్లల వివాహాలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గత బీఆర్ఎస్ పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అధోగతి పాల్జేశారన్నారు. చేతగాని గత పాలకులు ఇప్పుడు రోడ్లెక్కి తైతెక్కలాడుతున్నారని విమర్శించారు. మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, మానకొండూర్, ఊటూరు, గట్టుదుద్దెనపల్లి, దేవంపల్లి ప్యాక్స్ చైర్మన్లు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, గంగుల రాంరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మండల సర్పంచుల ఫోరం చైర్మన్ పెంచాల కిషన్ రావు, పార్టీ నాయకులు రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రేవెల్లి రాజలింగం, కోండ్ర సురేష్, మ్యాద తిరుపతిరెడ్డి, గొల్లెన కొమురవ్వ, కనవేణి అక్షయ, తోట శ్రీనివాస్,గొల్లెన కొమురయ్య, దూలం దేవేంద్ర, వీరస్వామి, హరీష్,బుర్ర శ్రీధర్ గౌడ్, వి.శ్రీనివాస్ గౌడ్, కనకం కుమార్, కనవేణి శ్రీనివాస్, సహదేవ్, జీడి శ్యాంసుందర్, సతీష్ పాల్గొన్నారు.





కేటీఆర్‌కు ఘన స్వాగతం

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కాంగ్రెస్ ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కరీంనగర్ గీతా భవన్ చౌరస్తాలో నిర్వహించ నున్న నిరసన కార్యక్రమానికి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అలుగునూర్ లో ఘన స్వాగతం పలికారు. భారీ క్రేన్ సహాయం తో గజమాలవేసి సన్మానించారు. కేటీఆర్ జిందాబాద్ అంటూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాల్వ మల్లేష్ సతీమణి స్వప్న ఆధ్వర్యం లో మహిళలు రాఖీలు కట్టారు. అనంతరం ర్యాలీగా కరీంనగర్ వెళ్లారు.

కేటీఆర్ కారుకు ప్రమాదం

తిమ్మాపూర్, ప్రభాత వార్త : కరీంనగర్ వెళ్తున్న కేటీఆర్ కు కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్ అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు ఆగిన కేటీఆర్ అనంతరం తన కారులో కాన్వాయ్ తో కరీంనగర్ వెళుతున్న క్రమంలో వెనుక కూర్చున్న వారు డోర్ తెరువగా లారీ తగిలి డోర్ చిన్నగా దెబ్బతిన్నది. ప్రమాదం తప్పింది.ఆ సమయంలో కేటీఆర్ కు మహిళలు రాఖీలు కడుతున్నారు.

అభయఆంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని లింగాపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి భారీ (20 ఫీట్లు పొడవైన)విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. ముందుగా ప్రత్యేక పూజలు చేపట్టి, హోమం నిర్వహించారు. గ్రామంలో భారీ విగ్రహాన్ని గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మవ్వ సమ్మయ్య, ఉప సర్పంచ్ తాళ్ల వెంకటయ్య, వెల్ది సర్పంచ్ కిషన్ రావు, మాజీ సర్పంచ్ పోల్సాని మురళీధర్ రావు,మాజీ ఎంపిటిసి పోల్సాని పీతంబర్ రావు, మాజీ సర్పంచ్ గాలిపెల్లి వసంత కొమురయ్య, సిరిసిల్ల పర్శరాములు, గాలిపల్లి రమేష్, గాలిపల్లి భూమయ్య, నటరాజ్,తాళ్ల రాజయ్య, తాళ్ల శేఖర్,సిరిసిల్ల అరుణ్ కుమార్, భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయుకు ఘన సన్మానం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వల్లాల జగన్ అధ్వర్యంలో శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధక్రిష్ణ జయంతి సందర్భంగాజాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకులు ఘనంగా నిర్వహించారు.స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునిత, ఉమాదేవి, సుదీష్ణ, జెడ్ పి ఎస్ ఎస్ జూలపెల్లి నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పిట్టల లచ్చయ్య, వడకాపూర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దూస రమేష్, అరుణ లను ఘనంగా సన్మానించారు.అధ్యక్షులు వల్లాల జగన్, సెక్రటరీ దూస రాము, కోశాధికారి సిరిపురం రాజు మాట్లాడుతుసర్వేపల్లి రాధక్రిష్ణ చెప్పిన పలుకులు తల్లీతండ్రులే మనకు మొదటి గురువులని, విద్యనేర్పిన గురువులు వారితో సమానమని ఆ ఉపాధ్యాయులు నేర్పిన పాటాలు వల్ల మనం అన్ని రంగాలలో ముందుంజలో ఉంటున్నమని కొనియాడారు.జిల్లా జాయింట్ ట్రెజరర్ కొల్లూరి జతేందర్ మాట్లాడుతుమార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తును శ్రమించాలని



కొనియాడారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సునిత మాట్లాడుతుపాఠశాలకు సీలింగ్ ఫ్యాన్స్ అవసరమున్నావని కోరడం జరిగిందని ఎడ్యూకేషనల్ కోశాధికారి తొడుపునూరి సత్యనారాయణ వారు వెంటనే స్పందించి ఇస్తామని ప్రకటించడం అభినందనీయమని కొనియాడారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన చొప్పదండి లయన్స్ క్లబ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ సెక్రటరీ దూస రాము, కోశాధికారి సిరిపురం రాజు, జిల్లా మైక్రో మెంబర్స్ తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్,చింతల రవి, కోడూరి క్రిష్ణమూర్తి, దూస కైలాసపతి తదితరులు పాల్గొన్నారు

మదర్ తెరిసా చూపిన సేవా మార్గాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

చొప్పదండి,ప్రభాతవార్త: సెయింట్ మదర్ తెరిసా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం, కృష్ణాష్టమి, మదర్ తెరిసా వర్ధంతి కార్యక్రమాలను శనివారం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా నిర్వహించారు. అనంతరం మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మదర్ తెరిసా సేవలను స్మరించుకుంటూ, ఆమె చూపిన ప్రేమ, కరుణ, సేవా మార్గాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సందేశమిచ్చారు.కృష్ణాష్టమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల



ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ వినోద్ కుమార్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ముందుగా డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం గురించి తమ ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థులచే ఉపాధ్యాయులు ప్రదర్శించిన ఖిలఘునాటికఖి అందరిని అలరించింది. విద్యార్థులు తమ నృత్య ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలను అందించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు అభిమానంతో సమర్పించిన ఖిచిత్రమాలిక ఖివిశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ సమాజంలో పిల్లల అభివృద్ధికై కృషి చేసే వారిలో తల్లిదండ్రుల తరువాత గురువు యొక్క స్థానం ఎంతో ఉన్నతమైనదని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ గురువుల మాటలను అనుసరించాలని, ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

రుక్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుక్మాపూర్ లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణ న్ గొప్పతత్వవేత్త , రాజనీతిజ్ఞుడు ఉపాధ్యాయ వృత్తిని నుండి మన భారతదేశానికి రాష్ట్రపతిగా ఎదిగిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎస్.సురేందర్



తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎమ్.శారద, ఎస్.ఉమాదేవి, బి.మల్లికార్జున్, సిఆర్పి సురేందర్ పాల్గొన్నారు.

ఖాతాదారు నామినికి రూ, 2 లక్షల ప్రధానమంత్రి బీమా చెక్కు అందజేత

మల్యాల ,ప్రభాతవార్త:

మల్యాల మండలం గొర్రె గుండం గ్రామానికి చెందిన తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారు అయిన సుంకే నవ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నామిని అయిన ఆమె భర్త లచ్చయ్యకు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా ద్వారా మంజూరైన రూ, 2 లక్షల విలువ గల చెక్కును శనివారం రామన్నపేట తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ బాల కిషన్, లీడ్ బ్యాంకు ఎఫ్ ఎల్ సి మధుసూదన్ అందజేశారు, అర్హులైన ప్రతి ఒక్కరు బీమా సదుపాయాన్ని కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకే అంజలి లచ్చయ్య, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ వెంకటేష్, రమేష్, విజయ్ ఎఫ్ ఏ స్వప్న, జలంధర్ పాల్గొన్నారు,



సీఎం రేవంత్ రెడ్డి ద్వారా పురస్కారాన్ని అందుకున్న మల్యాల కళాశాల ప్రిన్సిపాల్



మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నారు, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం కొడంగల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోఈ పురస్కారాలను అందజేశారు, మల్యాల ప్రిన్సిపాల్శివరామకృష్ణ కు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి శాలువా తో సన్మానించి ప్రశంసా పత్ర తో పాటు పారితోషికంగా రూ,10 వేల చెక్కును ఇచ్చి అభినందించారు, కార్యక్రమంలో వైద్య ,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణి ,ఇంటర్మీడియట్ కమిషనర్ అభిలాష తదితరులు పాల్గొన్నారు,

పేకాట స్థావరం పై పోలీసుల దాడి

:ఐదుగురు వ్యక్తుల పై కేసు నమోదు

మల్యాల,ప్రభాతవార్త: మండలంలోని తాటిపల్లి శివారులో గల కొంపల్లిలో కొందరుపేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం సాయంత్రం మల్యాల ఎస్ఐ సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు, ఈ దాడిలో తాటిపల్లి, లంబాడి పల్లి గ్రామాలకు చెందిన ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని వారి వద్ద పేకాటకార్డులతోపాటు రూ,10050 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు, జూదం నిర్వహించడం చట్టరీత్య నేరమని, పేకాటకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా ఎస్సై సందీప్ కోరారు,

ఓబులాపూర్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మల్యాల, ప్రభాతవార్త:మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గ్యాదం కుమార్ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, టీచర్లు రమేష్, తేజస్విని, అలేఖ్య, మానస లను శాలువాలతో సన్మానించారు, పాఠశాల తరగతి గది నుండి విద్యార్థులను భావి భారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు మరువలేనివనిఈ సందర్భంగా సర్పంచ్ కొనియాడారు, కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప పాల్గొన్నారు,

రుక్మ పూర్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయునికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలంలోని ఆదర్శ పాఠశాల రుక్మాపూర్ లో టీజీటీ తెలుగు గా పనిచేస్తున్న గూట్ల మధుసూదన్ కు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ సత్కారం పొందినాడు ఈరోజు వికారాబాద్ జిల్లా కొడంగల్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి సమక్షంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రానా ఐఏఎస్, డైరెక్టర్ పాఠశాల విద్యాశాఖ డాక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్, ఎమ్మెల్సీ పాల్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నిమ్మల సుధాకర్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా బర్ల శ్రీనివాస్

కలెక్టర్ చేతుల మీదుగా ఘన సన్మానం



రామగిరి ప్రభాతవార్త పెద్దపల్లి జిల్లా కేంద్రం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు 2026లలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానో పాధ్యాయు లు బర్ల శ్రీనివాస్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక అయ్యారు. ఆధునిక సమాజంలో కొత్త నైపుణ్యంతో కల్వచర్ల లాంటి గ్రామీణ నేపథ్యం కలిగిన విద్యార్థులకు కార్పొరేట్ విద్యా అందిస్తూ పిల్లల్లో సృజనాత్మక ను పెంపొందించినందుకు గాను శ్రీనివాసును పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాధికారి శారద లు శనివారం శాలువాతో సత్కరించి, మెమెంటో అందించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా బర్ల శ్రీనివాస్ ఎన్నిక పట్ల ప్రభుత్వ ఆమోదిత పాఠశాల సంఘం రాష్ట్ర ఉప అధక్షులు యాదగిరి గౌడ్, జిల్లా గౌరవ అధక్షులు అంజ రెడ్డి , జిల్లా అధక్షులు కంది రవీందర్ రెడ్డి , రామగుండం అధక్షులు ఎ. సమ్మ రావు , కార్యదర్శి కొత్త శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు. విద్యార్థిని, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు

డిపార్ట్మెంటల్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఏరియా పర్చేస్ అధికారి



రామగిరి ప్రభాతవార్త రామగుండం 3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వర్క్ పీపుల్ స్పోర్ట్స్ !! గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం నందు ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి ఉద్యోగులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు.ఈ పోటీలను ఏరియా పర్చేస్ విభాగాధిపతి వి.రాజా రవిచరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం వివిధ క్రీడలలో పోటీలను నిర్వహిస్తుందన్నారు. కావున నిత్యం ఉద్యోగులు సాధన చేస్తూ, నైపుణ్యం సాధిస్తూ ముందుకెళ్లాన్నారు. అంతేకాకుండా రీజినల్, కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలలో నిర్వహించు పోటీలలో నైపుణ్యాన్ని ప్రదర్శించి ఏరియా పేరు నిలబెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు కోట రవీందర్ రెడ్డి, జి.శ్రీనివాస్, డివై పిఎం యండి. ఆసిఫ్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బుర్ల సదానందం, తోపాటు ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపైవెళ్తున్నఅధికారికిఆత్మీయ సన్మానం



రామగిరి ప్రభాతవార్త రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లో సివిల్ డి.జి.యం గా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం ఏరియా కు బదిలీ పై వెళ్తున్న బి.రాజేంద్ర కుమార్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు శనివారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయన్నారు. కార్యక్రమంలో ప్రవీణ్ వి ఫ్యాటింగ్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, కె.ఐలయ్య , షబ్బీరుద్దిన్, సి.జె.సురేఖ, ఆర్.రాజేశ్వరి, అప్సర్ పషా, రవిచరణ్, ఆసిఫ్ యాసిన్, జ్ఞానసంబంధన్, ప్రకాష్ , డివై పియం యం డి.ఆసిఫ్, సీనియర్ పిఓ టి.ప్రీతి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం ఉపాధ్యాయుల కు సన్మానం

విద్యార్థులకు షూ ల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి



రామగిరి ప్రభాతవార్త విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కల్వచర్ల సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని రామగిరి మండలం కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను వారు శనివారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే విద్యార్థులకు షూ, లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మంచి మార్గనిర్దేశం చేస్తూ, క్రమశిక్షణ, నైతిక విలువలు, విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు.విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతో పాటు ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంలో ఉపాధ్యాయులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామంలోని పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదలకు గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కుంభకోణం పై సమగ్ర విచారణ జరపాలని ఫిర్యాదు

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథనిలో వెలుగు చూసిన రూ 12.28 కోట్ల ప్రభుత్వ ధాన్యం కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలని ఖమ్మంపల్లి మాజీ సర్పంచ్ సముద్రాల సముద్రాల రమేష్ ఈడి, విజిలెన్స్, ఐటీ శాఖలకు ఫిర్యాదు చేసినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మున్సిపల్ పరిధి రైస్ మిల్లులలో జరిగినటువంటి అవకతవకల పైన చర్య తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. 7

సుమారు రూ. 20 కోట్లు ఈ వ్యవహారం పైన అధికారులు చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. బాధ్యులైన వారి ఆస్తులను జప్తి చేయాలని బ్యాంకు అకౌంట్ లను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు



ప్రగతి పాఠశాలలో ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని స్థానిక సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, విశిష్ట విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో బోధన బాధ్యతలను చేపట్టి, తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన, ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కేశవరెడ్డి మాట్లాడుతూ,ఁడాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యకు, ఉపాధ్యాయ వృత్తికి అత్యున్నత గౌరవాన్ని తీసుకువచ్చిన మహనీయులు. విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం. ఉపాధ్యాయులుగా ఒకరోజు బాధ్యతలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు బోధనలోని కష్టాలు, బాధ్యతలు, విలువలు ప్రత్యక్షంగా అర్థమవుతాయి. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు గురువుల పట్ల గౌరవభావాన్ని మరింత బలపరుస్తాయన్నారు.విద్యార్థులు ఉత్సాహంగా ఉపాధ్యాయుల పాత్రను పోషించడం అభినందనీయమని, విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తనను అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రతి భూమికి హద్దులు నిర్ణయిస్తారు ఐదు రెవెన్యూ



గ్రామాలలో పైలెట్ ప్రాజెక్టు తాహసీల్దార్ పర్నంది సుమన్

రామగిరి ప్రభాతవార్త గ్రామాలలోని ప్రతి భూమికి హద్దులు నిర్ణయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని రామగిరి తహసీల్దార్ పర్నంది సుమన్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ లో జరుగుతున్న భూమి రీ సర్వే కార్యక్రమాన్ని శనివారం స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావుతో కలిసి ఆయన పరిశీలించారు. రామగిరి మండలంలో పన్నూరు గ్రామంలో భూముల సర్వే పూర్తి అయిందని తెలిపారు. రత్నాపూర్, మేడిపల్లి, లొంక కేసారం, బుధవారం పేట గ్రామాలలో సర్వే నిర్వహిస్తరని తెలిపారు. గ్రామ సరిహద్దులు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, పట్టా భూముల వివరాలు పొందుపరుస్తూ సర్వే నిర్వహిస్తారని తెలిపారు. దీని కొరకు మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించారని ఆయన తెలిపారు. రైతులు తమ వద్ద ఉన్న పాస్ బుక్కులను తీసుకొని మోఖ మీదికి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ జీపీఓ పెర్క వెంకటేశ్వర్లు, లైసెన్స్ డ్ సర్వేయర్లు ఈసారపు మహేందర్, పడాల కృష్ణ, స్థానిక నాయకులు పబ్బా మొగిలి, ఒరై.సురేష్, జంగేటి కుమార్, అమరకొండ శ్రీనివాస్,కొండు వేణు తదితరులు పాల్గొన్నారు.

కన్నాల వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎంపీడీవో

మంథని రూరల్ ప్రభాత వార్త:మంథని మండలం కన్నాల గ్రామంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి శనివారం దర్శనం చేసుకున్నారు . శ్రావణమాసం చివరి శనివారని పురస్కరించుకొని ఆమె దర్శనం చేసుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వర్షాలు కురవాలని రైతులు సంతోషంగా ఉండాలని కోరారు. స్వామివారి దర్శనం చేసుకోవడం నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ మంథని ఏపీవో సదానందం టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ గ్రామ కార్యదర్శి మధుకర్ ఫీల్డ్

కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులు ఇబ్బందులు

రియంబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రభుత్వం విద్యార్థుల రియంబర్స్మెంట్ డబ్బులు వెంటనే విడుదల చేయాలని మాజీ మంత్రి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారు బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యంపై ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల పై జగిత్యాల పట్టణంలోని ఆర్ డి ఓ కార్యాలయం వద్ద విద్యార్థులతో కలిసి వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యా సాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి చైర్పర్సన్ దావా వసంత సురేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..దేశ భవిషత్ అయిన.. విద్యార్థుల సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుంది.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కెసిఆర్ కు నిరుద్యోగులు, ఉద్యోగులు,విద్యార్థి లోకం సబ్బండ వర్గాలు అండగా నిలిచాయి.కేసీఆర్ పాలనలో విద్యా, వైద్యానికి ప్రాధాన్యం ఇచ్చారు. తెలంగాణలోని 33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్కే దక్కుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో 260 గురుకుల పాఠశాల ఉంటే తెలంగాణ ఏర్పాటు అనంతరం కేసీఆర్ 650 గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం 740 కోట్లు విడుదల చేసింది. ఎస్సీ ఫీజు రీయింబర్స్మెంట్ 205 కోట్లు విడుదల చేసింది.కేంద్ర ప్రభుత్వం ఇచిన నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సిన నిధులు మంజూరు చేయక పోవడం నిధులు వెనక్కి వెళ్ళాయి.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల తో విద్యార్థులకు కళాశాలలు సర్టిఫికెట్ ఎలా ఇస్తాయని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలకు 12000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది.ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని కేసీఆర్ మరింత పటిష్ట గా అమలు చేశారు. బీసీల సబ్ ప్లాన్ కు ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి మూడేళ్లు గడుస్తుంది.విద్యార్థులకు ఇవ్వాల్సిన నిధులు ముసి సుంద రీకరణ.. ఫ్యూచర్ సిటీ పేరిట నిధులు కేటాయిస్తున్నారు. ఎన్నికల్లో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి 33 మాసాలు గడుసున్న 33 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు.జాబ్ క్యాలెండర్ అని చెప్పి అమలు చేయడం లేదు..

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేదాక నిన్ను నిద్రపోనివ్వం..

రెండేళ్లు మీ గుండెల్లో నిద్ర పోతాం.అని హెచ్చరించారు.ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం కంప్యూటర్ ఆపరేటర్లను తొలగించారుప్రభుత్వాన్ని కళ్ళు తెరిపిస్తాం..తులం బంగారం ఇవ్వడం లేదు.. కళ్యాణ లక్ష్మీ కింద ఇవ్వాల్సిన అసలు లక్ష కే ఎసరు పెట్టారు ప్రసూతి అయిన మహిళలకు మగ బిడ్డ పుడితే 12000 ఆడ బిడ్డకు 13000 లతోపాటు కేసీఆర్ కిట్ ఇస్తే రేవంత్ రెడ్డి ఆర్థిక భరోసా ఇవ్వడం లేదు..కేసీఆర్ కిట్ మూలాన పడేశారు.నిరుపేదలు, ఆడబిడ్డల పట్ల వివక్ష ఎందుకు అని నిలదీశారు జగిత్యాల ఉద్యమాల గడ్డ.. లక్ష్యం సాధించేదాకా పోరాటం చేస్తాం..రేవంత్ రెడ్డి పోవాలి.. కేసీఆర్ రావాలి.. అప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయి..జగిత్యాల ఎమ్మెల్యే బీ ఆర్ ఎస్ తరపున గెలిచి అభివృద్ధి పేరిట రేవంత్ రెడ్డి సంకలో చేరాడు. పార్టీ మారితేనే అభివృద్ధి జరుగుతుందా అని నిలదీశారు.ఎల్ రమణ జగిత్యాలలో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేశారు అని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా అన్ని కలశాలలు జగిత్యాలలో ఉన్నాయి..



జగిత్యాల విద్యా హబ్గా మారింది.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధి విధానాలు ఏమిటో చెప్పాలి..కేటీఆర్ ప్రారంభించిన పాఠశాలల్లోకి గ్రామాల్లోని పాఠశాలలు తరలిస్తు ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరిట కేవలం భవనాలు ఏర్పాటు చేస్తున్నారు చల్గల్ లో స్థలం అందుబాటులో ఉన్నప్పటికీ తాటిపల్లి లో 50 ఎకరాలు అందుబాటులో ఉన్నప్పటికీ మట్టి అమ్ముకునేందుకు గుట్టల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నారు.విద్యార్థుల జెన్ జీ ప్రధాని మోడీ మెడలు వంచారు. విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి మెడలు వంచుతాం..ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించేదాక బీ ఆర్ ఎస్ పోరాటం చేస్తుంది.కేటీఆర్ హైదరాబద్ కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ కథ..రేవంత్ రెడ్డి కథ ముగిసింది..

బీ ఆర్ ఎస్ పోరాటంతో ప్రజలను చైతన్య పరిచి రేవంత్ రెడ్డి పాలనకు చరమ గీతం పాడుతాం..ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యిరోజులైన అమలు చేయకపోవడంతో కెసిఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తున్నామన్నారు.కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం..రేవంత్ రెడ్డి కి కమీషన్ల పై ఉన్న శ్రద్ధ పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అమలు పై లేదు..ప్రభుత్వ పాఠశా లపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయింబర్స్ మెంట్ ప్రవేశపెడితే కేసీఆర్ పటిష్టపరిచారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వీధుల చేయడం లేదు. విద్యార్థి లోకం కన్నెర్ర చేస్తే ప్రభుత్వం కాలగర్భంలో కలిసిపోతుంది.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి, నిధులు విడుదల చేయాలి.కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎల్ రమణ అన్నారు.బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ..హామీలు నెరవేర్చేదాక పోరాటం చేద్దాం.విద్యార్థుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని రేవంత్ రెడ్డి కొత్త నాటకం ప్రారంభించారు. ఆశ చూపడం..మోసం చేయడంలో నెంబర్ 1 రేవంత్ రెడ్డి..పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణా రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నాశనం చేస్తున్నారు.. తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవలసిన బాధ్యత యువత పై ఉంది.యువతకు స్కూటీలు.. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. రేవంత్ రెడ్డి పాలన అంతం చేసే దాకా పోరాటం చేస్తాం..

కవ్వంపల్లి వాఖ్యాలపై మండిపడ్డ ఉపాధ్యాయులు..

తిమ్మాపూర్, ప్రభాత వార్త కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్లోని అరుంధతి కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను కవ్వంపల్లి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోడి టీచర్ అంటూ వివాదాస్పద వాక్యాలు చేశారు.నువ్వు ఎమ్మెల్యే కాకముందు గోసి గొంగడితో వచ్చావని, ఎమ్మెల్యే అయిన తర్వాత అన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కవ్వంపల్లి చేసిన వ్యాఖ్యలు సోషల్ మిడియాలో వైరల్ కావడంతో ఉపాధ్యాయ వర్గాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. టీచర్స్ డే నాడు ఇలా ఉపాధ్యాయ వృత్తిని కించపరిచేలా మాట్లాడట మెంటాని మండిపడుతున్నారు.



శ్రీ చైతన్యలో ఉపాధ్యాయదినోత్సవ వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త : తిమ్మాపూర్ మండలం ఎల్ యం డి కాలనిలో గల శ్రీచైతన్య ఫార్మసి కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు





ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మిక, పెన్షనర్లు,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్,సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావుల పిలుపు మేరకు సెప్టెంబర్ 10న తలపెట్టిన ఛలో హైదరాబాద్ఖి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల జిల్లా జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ సన్నాహకాల్లో భాగంగా జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి,కన్వీనర్ కందుకూరి రవిబాబు ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు వాల్ పోస్టర్ను ఆవిష్కరించారు.సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం,పీఆర్సీ అమలు, పెండింగ్లో ఉన్న ఆరు డీఏలు,బిల్లుల విడుదల, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని పటిష్టపరచడం వంటి ప్రధాన డిమాండ్లతో పాటు వివిధ శాఖలలో పెండింగ్లో ఉన్న 64 సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పోరాటానికి మద్దతుగా జగిత్యాల జిల్లా నుంచి కనీసం 3 వేల మందికి తగ్గకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు తరలిరావాలని కోరారు. జిల్లాలోని అన్ని శాఖల ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని దర్శించుకున్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని 40వ వార్డులో నాయిని బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వార్డు ప్రజలు, భగవద్భాంధవులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల మాజీ మున్సిపల్ చెర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. నాయిని బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు, వార్డు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.



అన్నపూర్ణ చౌరస్తాలో ఘనంగా శ్రీకృష్ణ వేడుకలు

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తాలో గత 40 సంవత్సరాలుగా బెస్తుల ఆధ్వర్యంలో సంప్రదాయ బద్ధంగా నిర్వహిస్తున్న శ్రీకృష్ణ వేడుకలు ఈ ఏడాది కూడా ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కౌన్సిలర్ అరవ లక్ష్మి, కొండ జగనన్న టీం సభ్యులు, ముఖ్య నాయకులు, హిందూ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా అన్నపూర్ణ చౌరస్తాలో శ్రీకృష్ణ వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది భక్తులు, హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండా లని నాయకులు, నిర్వాహకులు ఆకాంక్షించారు. భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో అన్నపూర్ణ చౌరస్తా ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. భక్తుల విశేష స్పందనతో శ్రీకృష్ణ వేడుకలుఘనంగా,విజయవంతంగా ముగిశాయి.



మార్కెట్ యార్డులో ప్యాడి క్లీనర్ మోటార్ల చోరీపై పోలీసులు విచారణ నైట్ వాచ్మెన్ అదుపులోకి తీసుకున్న ఎస్సై

మంథనిరూరల్ ప్రభాతవార్త: మంథని వ్యవసాయ మార్కెట్ యార్డులో 13 ప్యాడి క్లీనింగ్ మోటర్లు చోరీకి గురైన విషయాన్ని తెలుసుకున్న పోలీసులు శనివారం మార్కెట్ యార్డును సందర్శించి చోరీ జరిగిన విషయంపై విచారణ చేశారు. ఎస్సై సందీప్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని దాదాపు మూడు గంటల పాటు మార్కెట్ యార్డ్ లోని సిబ్బందిని విచారించారు 13 ప్యాడి క్లీనింగ్ చేసే మోటర్లు మాయం కావడం వెనుక ఎవరి హస్తం ఉంది అన్న విషయం పైన సమగ్ర దర్యాప్తు చేపట్టారు. లక్షల విలువ చేసే ప్యాడి క్లీనింగ్ మోటర్లు చోరీకి గురవడం వెనుక ఎవరి హస్తం ఉందో విచారణ చేపట్టారు. దీంట్లో భాగంగా నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్న వ్యక్తిని ఎస్ఐ సందీప్ కుమార్ అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించి విచారణ చేస్తున్నారు. అదేవిధంగా గత వారం రోజుల క్రితం జరిగిన ఈ సంఘటన పైన పోలీసు ఉన్నత అధికారులు మార్కెట్ యార్డ్ అధికారులు మార్కెట్ యార్డ్ ను సందర్శించి వివరాలు తెలుసుకుంటున్నారు. శనివారం మూడు గంటల పాటు విచారం చేసిన ఎస్ఐ తిరిగి ఆదివారం మరి కొంతమందిని విచారించినట్లు తెలిసింది. విలువగల ప్యాడి క్లీనింగ్ మోటర్లు



చోరీకి గురవడం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. పోలీసుల విచారణలో చోరీకి పాల్పడింది ఎవరు తిరిగి చోరీకీ గురైన ప్యాడి క్లీనింగ్ మోటర్లు తిరిగి మార్కెట్ యార్డ్ కు చేరుకుంటయాలేవో వేసి చూడాలి.

కాంగ్రెస్.ఏఐటీయూసీని తరిమికొట్టకపోతే సింగరేణికి మనుగడ ఉండదు...

కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని మార్చుకోదు..ఊసరవెల్లి నైజం కాంగ్రెస్‌దే

పిల్లల భవిష్యత్ గురించి ఏనాడు ఆలోచన చేయని దుద్దిళ్ల కుటుంబం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

రామగిరి ప్రభాతవార్త సింగరేణి మైన్స్ గేట్ల నుంచి కాంగ్రెస్, ఏఐటీయూసీ నాయకులను తరిమికొట్టకపోతే సింగరేణికి మనుగడ ఉండదని, అన్యాయాలు, అక్రమాలే జరుగుతాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ 420 హామీల 6 గ్యారంటీ లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులైనా సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం రామగిరి మండలం లద్నాపూర్ లోని ఓసిపి 2 మైన్ పై టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో కలిసి ఆయన నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తల నుంచి నాయకుల వరకు అందరిని అసహించుకుంటున్నా చాలా గొప్పగా చేస్తున్నాం.. మేమే చాలా గొప్ప అని చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. మెడికల్ అన్‌ఫిట్‌కు 50మంది వెళ్తే అందులో ముగ్గురు అన్‌పిట్ అయి 43మంది ఫిట్ అవుతున్నారని, ఇదేక్కడి న్యాయమని నెత్తి నోరు కొట్టుకున్నా కాంగ్రెస్ పార్టీ, ఏఐటీయూసీ వాళ్ల గేట్ల వద్దే ఆపుతున్నారని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు పోరాటం చేస్తేనే తెలంగాణ వచ్చిందని, 15ఏండ్ల కిందట బావుల కాడికి కాంగ్రెస్సోళ్లు వస్తే తరిమి కొట్టిండ్లని, మళ్లీ తరిమి కొడితేనే కార్మికులకు న్యాయం జరుగుతుంన్నారు. ఇప్పటికే సింగరేణిని మొత్తం అమ్మేశారని, వేలకోట్లకు కుదువ పెట్టుతాండ్లని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన ప్రతిపక్షాలు గొంతువిప్పితే హక్కును హరిస్తే ఇప్పటికే ఎర్రజెండాలు కనుమరుగు అవుతున్నాయని, ఏఐటీయూసీ పరిస్థితి అలాగే తయారైందన్నారు. కాంగ్రెస్ పార్టీతో కలిసి అక్రమాలు అన్యాయాల్లో బాగస్వాములయ్యారో అప్పుడే ప్రజల హృదయాల నుంచి పోయిండ్లని అన్నారు. మంత్రిగా అయిన మొదటి ఏడాదే తాను అడిగానని, మీ కుటుంబం 40ఏండ్లుగా అధికారంలో ఉంటున్నరు మంథనిలో రెండు కాటారంలో రెండు ఐటీ కంపెనీలు పెట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించమని అడిగా ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. మనం ఓటు వేస్తే వాళ్ల కుటుంబం ఆమెరకాకు పోయిండ్లే తప్ప ఇప్పటి వరకు మన పిల్లలు అమెరికాలకుపోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. . ఎనిమిది సార్లు ఓట్లేసి 40ఏండ్లు అవకాశం కల్పించామని, కానీ ఎప్పుడు ఆయనను ఏం చేసిండని అడుగాలనే ఆలోచన చేయలేదని అన్నారు. కళ్ల ముందే బీటెక్



ఎంబీఏ, ఎంటెక్‌లు చేసి రోడ్ల మీదనే తిరుగుతున్నారని, ఒక్క ఉద్యోగం ఇవ్వరు నోటిఫికేషన్‌లు ఇవ్వడం లేదన్నారు. దుద్దిళ్ల కుటుంబంపేరు మీద పది ఐటీ కంపెనీలు ఉన్నాయని, శూన్యమని అన్నారు. సింగరేణి కార్మికులు కష్టపడి చెమట రక్తాన్ని చిందించి బొగ్గు తీస్తే ఆ బొగ్గుతో వచ్చిన డీఎంఎఫ్‌టీ నిధుల్లో 300కోట్లతో పెద్దపల్లి కాటారం వరకు తీసుకువచ్చామని, రోడ్లను అద్భుతంగా తీర్చిదిద్దాలని ఆలోచన చేశామని, 95శాతం రోడ్డు పనులు కాగా కేవలం 5శాతం మిగిలిపోయిందన్నారు. సింగరేణిని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గానిదేనని కాంగ్రెస్ ఏఐటీయూసిని తరిమికొడితేనే సింగరేణిని రక్షి ంచుకోగలమని ఆయన సూచించారు. ఇప్పటికే అనేక మంది సింగరేణి అధికారులు కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పని చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాబోతుందని, కార్మికులను ఇబ్బంది పెట్టే అధికారులను వదిలిపెట్టమని రిటైర్డ్ అయినా పనిస్మెంట్ తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శంకేశి రవీందర్, తాటికొండ శంకర్, పూదరి సత్యనారాయణ గౌడ్, మేదరవేణి కుమార్ యాదవ్, రవిశంకర్, దాసరి సత్యనారాయణ, బొంకూరి పోశం, అసం తిరుపతి, మల్లయ్య గౌడ్, రాజయ్య, కుమార్, అశోక్, సల్వాల సదానందం, తదితరులు పాల్గొన్నారు.

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

మంథని రూరల్ ప్రభాతవార్త: మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు, హిస్టరీ షీటర్లకు శనివారం మంథని పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహించారు. వినాయక నవరాత్రులు నిమజ్జనం సందర్భంగా నేరాలు, విరోధాలు, బలవంతపు చందా వసూళ్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గుంపులు ఏర్పరచడం వంటి పనులు చేయవద్దని హెచ్చరించారు. స్టేషన్ పరిధి విడిచి వెళ్లే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద సమాచారం వెంటనే తెలపాలని సూచించారు. ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.పండుగ బందోబస్తు నిమిత్తం బీట్ చెకింగ్, నైట్ రౌండ్స్, ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. ప్రజలు పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని, ఏదైనా సమస్య ఉంటే మంథని పోలీసులను సంప్రదించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐ స్వామి, ఎస్సై సందీప్ కుమార్ పాల్గొన్నారు,



రాపెల్లి అశోక్‌కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఈఓ గద్వాల

శారద చేతుల మీదుగా ప్రశంసా పత్రం

ముత్తారంప్రభాతవార్త: సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ముత్తారం మండలంలోని శ్రీ సరస్వతీ విద్యాలయం కరస్పాండెంట్, సోషల్ టీచర్ రాపెల్లి అశోక్ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీఈవో గద్వాల శారద ఆయనను సన్మానించి ప్రశంసా పత్రాన్ని ప్రదానం చేశారు. గత మూడు దశాబ్దాలుగా



సోషల్ ఉపాధ్యాయుడిగా సేవలు అందిస్తూ, సొంతంగా ప్రైవేట్ పాఠశాలను నిర్వహిస్తూ ఎంతోమంది విద్యార్థులకు చక్కటి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న ఆయన కృషిని ప్రశంసించారు. రాపెల్లి అశోక్ ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు సాధించడం పట్ల ప్రైవేటు పాఠశాలల యూనియన్ జిల్లా అధ్యక్షులు మబ్బు కేశవ రెడ్డి, వివిధ ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, రమేష్ తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయునిగా కొమ్ము రాజ్ కుమార్



మంథని ప్రభాతవార్త:ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును మంథని గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు కొమ్ము రాజ్ కుమార్ అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోకలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా కొమ్ము రాజ్ కుమార్ ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును అందుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. అవార్డుతో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. రాజ్ కుమార్ కు ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డు రావడం పట్ల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉటూరి శ్రీనాథ్ తో పాటు పలు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

మైనారిటీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



మంథని రూరల్ ప్రభాతవార్త: అందని ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ స్వరూప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ చూపిన స్ఫూర్తితో ఉపాధ్యాయులు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

కరెంటు షాక్ తో మేక మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:మంథని మండలంలోని బట్టుపల్లిలో విద్యుత్ షాక్ తో మేక మృతి చెందిందిబట్టుపల్లి గ్రామానికి గడ్డి రాజయ్య కు చెందిన మేక మేతకు వెళ్లి చింతలచెరువు సమీపంలోని ట్రాన్స్ఫార్మర్ వద్ద కరెంటు తీగలకు తగిలి మృతి చెందింది. మేక సుమారు 20 వేల విలువ ఉంటుందని విద్యుత్ అధికారులు తమకు న్యాయం చేయాలని రాజయ్య కోరారు

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గురువులకు ఘన సన్మానం చేసిన జాతీయ సేవా పథకం బృందం





జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ముఖ్య అతిథిగా హాజరై, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు.

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ...

అక్షరాలు నేర్పిన గురువు నుంచి జీవిత విలువలు నేర్పిన ప్రతి ఉపాధ్యాయుడి కృషి మన ఎదుగుదలలో చెరగని ముద్ర వేస్తుందన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని, పేదరికం, అవకాశాల కొరత ఆయన లక్ష్యానికి అడ్డంకి కాలేదని గుర్తు చేశారు. నిరంతర అధ్యయనం, పట్టుదలతో ఆయన దేశ అత్యున్నత పదవికి చేరారని కొనియాడారు. సెప్టెంబర్ 5 కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, గురువుల విలువను గుర్తు చేసుకునే రోజని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రహరీ గోడ నిర్మాణానికి హామీ...

కళాశాల అభివృద్ధిపై స్పందిస్తూ... తాను మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలోనే కళాశాల ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయ్యేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన ప్రిన్సిపల్ కుమార్‌కు, అధ్యాపక బృందానికి, విద్యార్థులకు ఆయన ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎం. కుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కే. తిరుపతి, ఇ. జ్యోత్స్న దేవకీ, అధ్యాపకులు సీహెచ్. విశ్వనాథ్ రెడ్డి, జి. ప్రభాకర్, డి. మహేష్, ఎం. శ్రీధర్, ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అరటిపండ్ల అంజనేయస్వామికి.. భక్తుల ఆనంతకోటి మొక్కులు..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి భక్తాంజనేయ స్వామి గత 50 సంవత్సరాలుగా ఈ ప్రాంత భక్తుల పూజలు అందుకుంటున్నారు. ఆంజనేయస్వామి ఆలయంతో పాటు గ్రామపంచాయితీగా ఉన్న కొత్తపల్లి జమ్మికుంట మున్సిపాలిటీలో భాగమై నేడు కొత్తపల్లి ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా వావిలాల, ఇల్లందకుంట, మడిపల్లి, జమ్మికుంట నాలుగు ప్రధాన కూడళ్లు కలుపుతూ హనమన్ చౌరస్తాగా వాసికెక్కింది. దీనికి జమ్మికుంట మున్సిపాలిటీ పాలకవర్గం, అధికారులు లక్షలాది రూపాయల వెచ్చించి మున్సిపాలిటీలోనే ప్రత్యేకమైన చౌరస్తా కూడలిగా తీర్చిదిద్దుతున్నారు. దీనికి తోడుగా శ్రావణమాసం నాలుగోవ శనివారం కావడంతో ఆలయ కమిటీ వ్యవస్థాపకులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు ఆంజనేయస్వామి ఆలయాన్ని శనివారం సర్వంగా సుందరంగా ఆలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తుల కోర్కెలను తీర్చుతున్న ఈ భక్తాంజనేయస్వామికి రెండు వేల ఆరటిపండ్లతో స్వామివారికి ఆకర్షణీయంగా ఆలంకరించి తమలపాకుల దండలతో స్వామివారిని దేదివ్యమానంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్రరావు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ ఆలయంలో ప్రతియేట హనుమత్ జయంతి.. ఆలయ వార్షికోత్సవం శ్రావణ మాస ప్రత్యేక ఉత్సవాలు ఆంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. కొత్తపల్లి భక్తాంజనేయాస్వామి అంటేనే ఈ ప్రాంత భక్తుల పాలిట కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్నారు. ఈ అరటి పండ్ల ఆంజనేయస్వామికి శ్రావణమాసం కావడంతో భక్తులు ఆనంతకోటి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ, జగిత్యాల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవం శనివారం జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ , సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత గొప్పదని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు, మంచి ఆలోచనా విధానం, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల కృషి ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను గుర్తించి పురస్కారాలతో సత్కరించడం అభినందనీయమని, ఈ పురస్కారాలు మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు అదనపు కలెక్టర్ రాజా గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యత, సామాజిక



స్పృహ వంటి మంచి లక్షణాలను పెంపొందించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక బోధనా పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి పురస్కారాలతో సత్కరించడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తి, బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. పురస్కారాలు అందుకున్న ఉపాధ్యాయులు ఇతరులకు ఆదర్శంగా నిలిచి, విద్యార్థుల అభ్యున్నతికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, డిప్యూటీ సి ఇ ఓ నరేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దినేష్, సంబంధిత అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురిలో ఉప ముఖ్యమంత్రి భట్టి పర్యటన



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సెప్టెంబర్ 6, 7 తేదీల్లో జగిత్యాల జిల్లా ధర్మపురిలో పర్యటించనున్నారు. సెప్టెంబర్ 6వ తేదీ ఆదివారం సాయంత్రం 4.00 గంటలకు హైదరాబాద్‌లోని ప్రజా భవన్, బేగంపేట్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి, రాత్రి 7.30 గంటలకు ధర్మపురికి చేరుకుంటారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులతో సమావేశమై, రాత్రి ధర్మపురిలో బస చేయనున్నారు.సెప్టెంబర్ 7వ తేదీ సోమవారం తెల్లవారుజామున 2.58 గంటలకు ధర్మపురిలోని శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి దేవస్థానాల ఆధ్వర్యంలో పునర్నిర్మించనున్న శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొంటారు. అనంతరం ఉదయం 5.00 గంటలకు ధర్మపురి నుంచి రోడ్డు మార్గంలో హైదరాబాద్‌కు బయలుదేరి, ఉదయం 8.30 గంటలకు ప్రజాభవన్, బేగంపేట్‌కు చేరుకుంటారు.ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు భద్రత, బందోబస్తు, రవాణా, వసతి తదితర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమం

ఓటరు జాబితాలను పరిశీలించుకొని అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించాలి.. జిల్లా అడిషనల్ కలెక్టర్ ,జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి బి.ఎస్.లత.

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త; భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర సవరణ2026 (సార్ 2026)లో భాగంగా శనివారం జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మొదటి రోజు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ , జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి బి. ఎస్.లత తెలిపారు.మొదటి విడతలో భాగంగా రెండో రోజు ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నేడు, అనగా ఆదివారం (06.09.2026) జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 01.10.2026 అర్హత తేదీగా రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితాలను ప్రజలు తమ సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారు కొత్తగా ఓటరు నమోదుకు ఫారం6, పేర్ల తొలగింపుపై అభ్యంతరాల కోసం ఫారం7, ఓటరు జాబితాలోని వివరాల సవరణ లేదా చిరునామా మార్పు కోసం ఫారం8 ద్వారా దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు.ప్రత్యేక ప్రచార కార్యక్రమం సందర్భంగా సంబంధిత బూత్ స్థాయి



అధికారులు తమ పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉంటారని తెలిపారు. బూత్ స్థాయి ఏజెంట్లతో కలిసి ముసాయిదా ఓటరు జాబితాలను పరిశీలించి, అవసరమైన సవరణలను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చేపడతారని వివరించారు.జిల్లాలోని అర్హులైన పౌరులు, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైతే సంబంధిత దరఖాస్తులను తమ పోలింగ్ కేంద్రాల్లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

విద్యార్థులు,నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసింది

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్.

ధర్మపురి, ప్రభాతవార్త:



విద్యార్థులు, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. కేసీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్మపురిలో అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మాజీ మంత్రి మాట్లాడుతూ రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు రూ.300 కోట్ల బకాయిలు చెల్లించలేదని ఆరోపించారు. నర్సింగ్ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రద్దు చేసే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని, గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఉద్యోగాలను సైతం తమ ఖాతాలో వేసుకుంటోందని విమర్శించారు. ఎన్నికల ముందు ప్రకటించిన టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీ విద్యా ప్రోత్సాహకాలు, 18 ఏళ్ల నిండిన యువతులకు స్కూటీల పంపిణీ హామీలను అమలు చేయలేదని అన్నారు. ధర్మపురి అభివృద్ధికి గతంలో మంజూరైన రూ.25 కోట్ల నిధులను రద్దు చేయడంతో పాటు 6 వేల ఎకరాలకు నీరందించే అక్కపెల్లి ప్రాజెక్టు, కమలాపూర్, గంగ, గోదావరి రోడ్ల పనులను నిలిపివేశారని ఈశ్వర్ ఆరోపించారు. గోదావరి ప్రక్షాళనకు మంజూరైన రూ.25 కోట్లను సైతం అడ్డుకున్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల బకాయిలను వెంటనే విడుదల చేసి, నర్సింగ్ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను కొనసాగించాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెండు రోజుల పర్యటనలో భాగంగా ధర్మపురికి రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఆదివారం రాత్రి 7.30 గంటలకు ధర్మపురి చేరుకుంటారని, అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి గార్డెన్స్‌లో నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ధర్మపురిలో రాత్రి బస అనంతరం సోమవారం తెల్లవారుజామున 2.30 గంటలకు రూ.10 కోట్లతో చేపట్టనున్న ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను ఉప ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం ఉదయం 5.30 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు వెళ్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురికి జిల్లాస్థాయి పురస్కారం



పెగడపల్లి, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెగడపల్లి మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో వారికి అవార్డులు ప్రదానం చేశారు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు నాగభూషణం (జెడ్పీహెచ్ఎస్ నామాపూర్), ఎల్. శాంతమ్మ (జెడ్పీహెచ్ఎస్ సుద్దపల్లి హెచ్ఎం), బి.వి. సుబ్బారావు (ఎంపీపీఎస్ నంచర్ల హెచ్ఎం), వి. వంశీకృష్ణ (ఎంపీపీఎస్ పెగడపల్లి) పాఠశాల చెందిన ఉపాధ్యాయులు అవార్డులు అందుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు మండల విద్యాధికారి సులోచన, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ధర్మపురి రజక సంఘం కార్యవర్గం ఎన్నిక



ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి పట్టణ రజక సంఘం నూతన కార్యవర్గం శనివారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. గౌరవ అధ్యక్షుడు గుండారపు నర్సయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా కొనపర్తి రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా బండపల్లి సత్యనారాయణ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా గుండారపు నర్సయ్య, గుండారపు అర్జున్న, ఉపాధ్యక్షుడిగా ఎడమలపెల్లి తిరుపతి, కోశాధికారిగా గుండారావు అర్జున్ ఎంపికయ్యారు. ఎన్నిక అనంతరం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని, రజక కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తామని తెలిపారు.

మత్స్య సహకార సంఘం కార్యవర్గం ఏకగ్రీవం

అధ్యక్షుడిగా నేదరి మల్లేష్



పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి గ్రామ మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు. ముదిరాజ్ కుల బాంధవుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా నేదరి మల్లేష్, ఉపాధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్, కార్యదర్శిగా కుందేళ్ల చంద్రమోళి , డైరెక్టర్లుగా నేదరి రాములు, కుందేళ్ల కొమరయ్య, గట్టు కిషన్, సిరివెని విక్రమ్, నేదరి మహేష్, నేదరి శేఖర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో ముదిరాజ్ కుల బాంధవులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.

వైభవంగా ఉట్లపండగ వేడుకలు



ధర్మపురి, ప్రభాతవార్త:

ఉట్లపండగ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం ఉట్ల పండగ వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా ఇసుక స్థలం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం ఇసుక స్తంభం వద్ద విశ్రాంత మండపంపై ఆసీనులను చేశారు.తదుపరి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్,ఆలయ అధికారులు,అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఓడ్నాల లక్ష్మణస్వామి



గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలంలోని రంగదామునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఓడ్నాల లక్ష్మణస్వామి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. విద్యార్థులకు హిందీ భాషను సులభతరమైన మద్దతుల్లో బోధించడంతోపాటు విద్యా క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నందుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా విద్యాధికారి రాము, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లు శాలువాతో సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ జెల్ల అఖిల అనిల్,ఉప సర్పంచ్ ఎన్నగదుల శ్రీనివాస్, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి, ప్రభాతవార్త



: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని రాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లోత్తునూరు ఎంపీపీఎస్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. లోత్తునూరు సర్పంచ్ ఆకుల సుమన్‌గౌడ్, రాపల్లి ఉపసర్పంచ్ నల్ల పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉప్పు జలపతి, కుమారస్వామి, ఉపాధ్యాయులు జయశ్రీ, స్వప్న తదితరులను శాలువాలతో సత్కరించారు. ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు రాధాకృష్ణన్ సేవలను స్మరించుకున్నారు. విద్యార్థులను ఉన్నతమైన స్థానాలకు తీసుకెళ్లే విధంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. కార్యక్రమంలో లోత్తునూరు ఉపసర్పంచ్ ఓరగంటి మల్లేష్, రాపల్లి మాజీ సర్పంచ్ నల్ల శ్యామ్, వార్డు సభ్యులు కొక్కుల రాజేందర్, మాదాసు వెంకటేష్, నల్ల సురేష్ పాల్గొన్నారు.